
RNI No. APTEL/2009/28868

# సిటిజన్ టైమ్స్

తెలుగు దినపత్రిక

ప్రజా సమస్యలపై పోరాటమే మా లక్ష్యం

CITIZEN TIMES TELUGU DAILY



VOLUME: 17 | ISSUE: 129 | EDITOR: KANCHERLA SANDEEP KUMAR | VISAKHAPATNAM 6-12-2025 | Pages: 8 | Rs: 2/-

సంపుటి : 17 | సంచిక : 129 | ఎడిటర్ : కంచర్ల సందీప్ కుమార్ | విశాఖపట్నం 6-12-2025 | పేజీలు : 8 | రూ: 2/-

### తక్కువ సమయమైనా

# ఇష్టపడి చదవాలి

మెగా పీటీఎంలో సీఎం చంద్రబాబు

- పార్వతీపురం మన్యం జిల్లా భామినిలో మెగా పేరెంట్స్-టీచర్స్ మీటింగ్
- సీఎం చంద్రబాబు చేతుల మీదుగా గ్యారంటీడ్ ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమం ప్రారంభం
- ప్రభుత్వ పాఠశాలల్లో క్లిక్కర్ విధానానికి శ్రీకారం చుట్టిన ప్రభుత్వం
- విద్యార్థులు, తల్లిదండ్రులతో ముఖాముఖి నిర్వహించిన సీఎం, మంత్రి లోకేశ్
- విద్యార్థుల ప్రదర్శనలు, నైపుణ్యాలను అభినందించిన ముఖ్యమంత్రి



**భామిని, సిటిజన్ టైమ్స్**

పార్వతీపురం మన్యం జిల్లా భామిని ఆదర్శ పాఠశాలలో నిర్వహించిన 'మెగా పేరెంట్స్-టీచర్స్ మీటింగ్ (పీటీఎం)' పండుగ వాతావరణంలో ఉత్సాహంగా జరిగింది. ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరై, రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కోసం రెండు కీలక కార్యక్రమాలను లాంఛనంగా ప్రారంభించారు. విద్యా, ఐటీ శాఖల మంత్రి

తరువాయి 2లో..

### నాన్న నా పీటీఎంకు ఎప్పుడూ రాలేదు...

# కానీ మీరు అదృష్టవంతులు...

- ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రుల మైండ్‌సెట్ మారాలి
- మెగా పీటీఎం వేదికగా విద్యారంగంపై లోకేశ్ కీలక వ్యాఖ్యలు
- ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు తల్లి త్యాగాన్ని గుర్తు చేసిన లోకేశ్
- పాఠశాలల నుంచి రాజకీయాలను పూర్తిగా దూరం చేశామని స్పష్టీకరణ
- విద్యా సంస్కరణల కోసం పవన్ కల్యాణ్ సలహాలు తీసుకుంటున్నామన్న మంత్రి






**భామిని, సిటిజన్ టైమ్స్**

"మిమ్మల్ని చూస్తుంటే నా పాఠశాల రోజులు గుర్తొస్తున్నాయి. మాది క్లాసులో అల్లరి బ్యాచ్. మా టీచర్ ఎప్పుడూ అమ్మకు ఫిర్యాదు చేసేవారు. మా నాన్న నా పేరెంట్-టీచర్ మీటింగ్కు (పీటీఎం) ఎప్పుడూ రాలేదు. కానీ, ఈ రోజు మీ పీటీఎంకు ఏకంగా ముఖ్యమంత్రే వచ్చారు. ఈ విషయంలో మీరంతా చాలా అదృష్టవంతులు" అని రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ భావోద్వేగంగా అన్నారు. ఎంత పని ఒత్తిడి ఉన్నా తాను తన కుమారుడు దేవాన్ష్ పీటీఎంకు తప్పకుండా వెళతానని తెలిపారు. తన తండ్రి, ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండ నియోజకవర్గంలోని భామిని ఏపీ మోడల్ స్కూల్లో నిర్వహించిన 'మెగా పీటీఎం 4.0' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన స్ఫూర్తిదాయక ప్రసంగం చేశారు.

**ఆయన తల్లి త్యాగం మరువలేనిది**

చదువు విలువను, తల్లిదండ్రుల త్యాగాన్ని విద్యార్థులకు అర్థమయ్యేలా మంత్రి లోకేశ్

తరువాయి 2లో..

### ప్రభుత్వ గుత్తాధిపత్యమే కారణం..


# ఇండిగో విమాన సర్వీసులపై రాహుల్



**న్యూస్ డెస్క్, సిటిజన్ టైమ్స్**

దేశంలోని అతిపెద్ద విమానయాన సంస్థ ఇండిగో సర్వీసుల్లో అంతరాయం కొనసాగుతుంది. దీనిపై తాజాగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించారు. ప్రభుత్వ గుత్తాధిపత్యమే దీనికి ప్రధాన కారణమంటూ ఆయన ఆరోపణలు చేశారు. ఈ

తరువాయి 2లో..



### ఆంక్షలున్నప్పటికీ..

# ఇంధన సరఫరా కొనసాగిస్తాం

**న్యూస్ డెస్క్, సిటిజన్ టైమ్స్**

భారత పర్యటనలో ఉన్న రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ శుక్రవారం ప్రధానమంత్రి నరేంద్రమోదీతో భేటీ అయ్యారు. అనంతరం సంయుక్త మీడియా సమావేశంలో పుతిన్ మాట్లాడుతూ.. అమెరికా లాంటి దేశాల నుంచి వాణిజ్య ఒత్తిడులు ఎదురైతున్నప్పటికీ .. భారత్-రష్యా మధ్య ఇంధన సరఫరా కొనసాగుతుందని స్పష్టం చేశారు. పశ్చిమ దేశాల నుంచి వస్తున్న ఒత్తిడుల కారణంగా కొంతకాలంగా చమురు దిగుమతులను భారత్ తగ్గించినప్పటికీ.. ఆ దేశాభివృద్ధికి సహకరించడం కోసం సరఫరాను పెంచేందుకు చర్యలు చేపడతామని పేర్కొన్నారు. గతేడాది భారత్-రష్యా మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం 12 శాతం పెరిగి.. రికార్డు సృష్టించిందని రష్యా అధ్యక్షుడు అన్నారు. ఈ ఏడాది కూడా ఇదే స్థాయిలో పెరుగుదల ఉంటుందని

తరువాయి 2లో..

### ఏపీలో యూనివర్సల్

# హెల్త్ పాలసీ..

రూ. 25 లక్షల వరకు ఉచిత వైద్యం




**న్యూస్ డెస్క్, సిటిజన్ టైమ్స్**

రాష్ట్రంలోని ప్రజలందరికీ నాణ్యమైన వైద్యాన్ని అందించే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న 'యూనివర్సల్ హెల్త్ పాలసీ' అమలుకు తొలి అడుగు పడింది. పేద, ధనిక అనే తేడా లేకుండా ప్రతి కుటుంబానికి ఆరోగ్య భరోసా

తరువాయి 2లో..

### ఒక్కోసారి ఉపాధ్యాయులను చూస్తే

# నాకు బాధేస్తుంది

- చిలకలూరిపేటలో పేరెంట్-టీచర్స్ మీటింగ్కు హాజరైన పవన్ కల్యాణ్
- ఉపాధ్యాయులు దైవసమానులని, వారిని గౌరవించాలని సూచన
- ఆడపిల్లలను ఉన్నత చదువులు చదివించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి
- పాఠశాలకు 25 కంప్యూటర్లతో లైబ్రరీ ఏర్పాటు చేస్తానని హామీ
- 'డొక్కా సీతమ్మ' మధ్యాహ్న భోజన పథకంతో నాణ్యమైన ఆహారం అందిస్తున్నామన్న పవన్




**చిలకలూరిపేట, సిటిజన్ టైమ్స్**

"ఉపాధ్యాయులను చూస్తే ఒక్కోసారి నాకు బాధేస్తుంది. ఇంట్లో ఇద్దరు బిడ్డలుంటేనే, వారిని స్కూలుకు పంపితే కాసేపు ప్రశాంతంగా ఉంటుందని తల్లిదండ్రులు అనుకుంటారు. అలాంటిది, ఒకే గదిలో అంతమంది పిల్లల అల్లరిని భరిస్తూ, వారిని క్రమశిక్షణలో పెడుతూ పాఠాలు చెప్పాలంటే ఉపాధ్యాయులు ఎంత అలసిపోతారో ఆలోచించండి"

తరువాయి 2లో..

# రైతులను మోసం చేసిన చరిత్ర జగన్‌ది

- జగన్ మరోసారి అబద్ధాలతో ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారన్న మంత్రి
- రైతులను దగా చేసిన వైసీపీ ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తోందని విమర్శ
- కేవలం 4 గంటల్లో రూ.3,350 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశామని వెల్లడి
- రాష్ట్రవ్యాప్తంగా రైతులకు 50 వేల టార్పాలిన్లు ఉచితంగా అందిస్తున్నామన్న నాదెండ్ల



**, సిటిజన్ టైమ్స్**

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మరోసారి అబద్ధాలను ప్రచారం చేస్తున్నారని, ప్రజలు ఆయన మాయమాటలు నమ్మి మోసపోవద్దని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ హితవు పలికారు. వైసీపీ పాలనలో రైతులను నిలువునా ముంచి, దళారుల వ్యవస్థను ప్రోత్సహించిన చరిత్ర జగన్దని, ఇప్పుడు రైతులపై మొసలి కన్నీరు కారుస్తున్నారని ఆయన తీవ్రంగా విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ రైతులకు భరోసా కల్పించారని మనోహర్ తెలిపారు. కేవలం నాలుగు గంటల వ్యవధిలోనే రూ.3,350 కోట్లను రైతుల ఖాతాల్లోకి జమ చేశామని గర్వంగా చెబుతున్నామన్నారు. తుపాన్ల వంటి విపత్కర పరిస్థితుల్లో రైతులకు అండగా నిలిచేందుకు 50 వేల టార్పాలిన్లను ఉచితంగా అందిస్తున్నామని, ప్రతి రైతు సహాయక కేంద్రంలో 30 టార్పాలిన్లు అందుబాటులో ఉంచామని వివరించారు. ధాన్యం కొనుగోళ్లలోనూ తమ ప్రభుత్వ పనితీరు స్పష్టంగా కనిపిస్తోందని నాదెండ్ల అన్నారు. వైసీపీ ప్రభుత్వం 2023-24లో 5.22 లక్షల

తరువాయి 2లో..

# శ్రీశైలం డ్యాంకు పొంచి ఉన్న పెను ప్రమాదం..

- డ్యాం దిగువన భారీ గొయ్యి!
- శ్రీశైలం డ్యాం భద్రతకు పొంచి ఉన్న పెను ముప్పు
- డ్యాం దిగువన 45 మీటర్ల లోతైన భారీ గొయ్యి గుర్తింపు
- గాల్లో వేలాడుతున్న డ్యాం అప్రాన్
- తక్షణమే మరమ్మతులు చేపట్టాలని నిపుణుల కమిటీ సిఫార్సు



**శ్రీశైలం, సిటిజన్ టైమ్స్**

కృష్ణానదిపై నిర్మించిన శ్రీశైలం డ్యాం భద్రతకు పెను ముప్పు పొంచి ఉందని నిపుణుల కమిటీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. డ్యాం దిగువన ప్లంజ్పూల్లో భారీ గొయ్యి ఏర్పడటంతో ఆనకట్ట భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని హెచ్చరించింది. ఈ ఏడాది

తరువాయి 2లో..

## ఎడిటోరియల్

# ప్రజల సంతృప్తి.. ఈ సారి మరో లెవిల్.. !

ప్రజల సంతృప్తిని ఎప్పటికప్పుడు కొలుచుకుంటున్న సీఎం చంద్రబాబు ఈ దఫా మరింత దూకుడుగా నిర్ణయం తీసుకుంటున్నారు. ప్రధానంగా ఇప్పటి వరకు నాయకులు, ఎమ్మెల్యేల వ్యవహార శైలిపై ఆయ న సమీక్షలు చేస్తున్నారు. ప్రజల సంతృప్తి పెరిగేలా చర్యలు తీసుకుంటున్నారు. దీని వల్ల కొంత మార్పు అయితే కనిపించింది. ప్రజల సంతృప్తి స్థాయిలో మార్పులు కనిపించాయి. తొలినాళ్లలో 65-70 మధ్య ఉన్న సంతృప్త స్థాయిలు 80 శాతానికి పెరిగాయి. ఇక, ఇప్పుడు మరో లెవిల్లో ప్రజల సంతృప్త స్థాయిలు పెంచాలన్నది ప్రభుత్వ ఆలోచన. ఈక్రమంలోనే సీఎం చంద్రబాబు ఇటీవల ఉన్నతాధికారులతో భేటీ అయ్యారు. ప్రతి శాఖలోనూ.. సంతృప్త స్థాయిలు ఉండాలని.. అవి పెరగాలని వారికి సూచించారు. అంతేకాదు.. వచ్చే నెల నాటికి సంతృప్త స్థాయిలో మార్పులు రావాలని సూచించారు. ప్రధానంగా రెవెన్యూ, దేవదాయ, హోం శాఖల విషయంపై ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. వీటిలో సంతృప్త స్థాయిలు పెరగాలన్నది చంద్రబాబు చేసిన సూచన. పస్తుతం ఈ మూడు శాఖల్లోనూ ప్రజల సంతృప్త స్థాయిలో భిన్నంగా ఉంటున్నాయి. రెవెన్యూ శాఖ పరిధి లో 40-50 శాతం లోపే సంతృప్తిగా ఉన్నారన్నది ప్రధాన చర్చ. నిజానికి నిరంతరం ప్రజలతో మమేకమ వుతున్న శాఖ కూడా ఇదే. భూముల రిజిస్ట్రేషన్ నుంచి ఆస్తుల వరకు.. అన్నివిషయాలతోనూ ప్రజలతో నేరుగా సంబంధం ఉన్న శాఖ ఇది. అయితే.. ఈ విషయంలో ప్రజలు అసంతృప్తిగా ఉన్నారన్నది ప్రభుత్వానికి అందుతున్న సమాచారం. ఇక, హోం శాఖ విషయంలోనూ మరింత ఎక్కువగా ప్రజల్లో అసంతృప్తి కనిపిస్తుందన్నది ప్రభుత్వానికి అందుతున్న సమాచారం. దీంతో ఈ శాఖను కూడా ప్రక్షాళన చేయడంతోపాటు.. ప్రజలకు చేరువ చేయాలని భావిస్తోంది. హోం శాఖ పరంగా కూడా ప్రజల్లో సంతృప్త స్థాయిని పెంచాలని భావిస్తోంది. అదేసమయంలో ఎక్కువ మంది ప్రజలకు సెంటిమెంటుగా ఉన్న దేవదాయ శాఖ పనితీరును కూడా తాజాగా సీఎం చంద్రబాబు సమీక్షించారు. ప్రజల సంతృప్త స్థాయిలో ఈ శాఖ మరింత వెనుకబడి ఉందని చెప్పారు.దీనిని పుంజుకునేలా చేయాలన్నది సీఎం చంద్రబాబు ఆలోచన. మొత్తంగా సంతృప్త స్థాయిలు పెంచేదిశగా అడుగులు వేస్తున్నారు.

# ఏపీలో యూనివర్సల్ హెల్త్ పాలసీ..

కల్పించే ఈ పథకం కింద రూ. 25 లక్షల వరకు ఉచిత వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ఎన్టీఆర్ వైద్య సేవ - ఏబీపీఎంజేఏవై పథకాన్ని హైబ్రిడ్ మోడ్‌లో అమలు చేయడానికి టెండర్లను ఆహ్వానించింది. ఆంధ్రప్రదేశ్ వైద్యారోగ్య-కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్ గురువారం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ విధానం ప్రకారం, వార్షికాదాయం రూ. 5 లక్షలలోపు ఉన్న నిరుపేద కుటుంబాలకు రూ. 2.50 లక్షల వరకు ఇన్సూరెన్స్ మోడ్‌లో వైద్యం అందిస్తారు. ఒకవేళ వైద్య ఖర్చులు ఆ పరిమితి దాటితే, రూ. 25 లక్షల వరకు అయ్యే అదనపు ఖర్చును ఎన్టీఆర్ వైద్యసేవ ట్రస్ట్ భరిస్తుంది. దారిద్ర్య రేఖకు ఎగువన ఉన్న (ఏపీఎల్) కుటుంబాలకు రూ. 2.50 లక్షల వరకు ఇన్సూరెన్స్ వర్తిస్తుంది. ఈ పథకం అమలు కోసం టెండర్ నిబంధనలలో ప్రభుత్వం కొన్ని కీలక సవరణలు చేసింది. ఇన్సూరెన్స్ క్లెయిమ్ రేషియో 120 శాతం దాటితే, ప్రీమియంకు మించిన అదనపు ఖర్చును ట్రస్ట్, బీమా కంపెనీ చెరి సగం భరిస్తాయి. ప్రభుత్వ ఆసుపత్రులలో అందించే 521 రకాల ప్రత్యేక సేవలకు అయ్యే ఖర్చును ముందుగా బీమా కంపెనీ చెల్లించి, ఆ తర్వాత ట్రస్ట్ నుంచి రీయింబర్స్‌మెంట్ పొందుతుంది. ఎంప్లాయీస్ హెల్త్ స్కీమ్ (ఈహెచ్ఎస్), వర్కింగ్ జర్నలిస్ట్ స్కీమ్ మినహా రాష్ట్రంలోని మిగిలిన అన్ని కుటుంబాలు ఈ పాలసీకి అర్హులు. ఇప్పటికే పీఎంజేఏవై, ఎన్టీఆర్ వైద్యసేవ లబ్ధిదారులు కూడా ఇందులో చేరవచ్చు. ఈ యూనివర్సల్ హెల్త్ పాలసీ ద్వారా రాష్ట్రంలోని సుమారు 1.63 కోట్ల కుటుంబాలకు ప్రయోజనం చేకూరనుందని ప్రభుత్వం అంచనా వేస్తోంది.

## నాన్న నా పీటీఎంకు ఎప్పుడూ రాలేదు...

# కానీ మీరు అదృష్టవంతులు...

ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జీవితంలోని ఒక ముఖ్య ఘట్టాన్ని వివరించారు. "ఒకప్పుడు మన దేశాన్ని బ్రిటీష్ వారు పాలిస్తున్న రోజుల్లో, సుబ్బమ్మ అనే తల్లి తన కొడుకుని ఎంతో కష్టపడి చదివించింది. ఒకసారి కొడుకు ఫీజు కోసం మూడు రూపాయలు కట్టాల్సి రాగా, ఆమె వద్ద డబ్బులు లేవు. తన పుట్టింటి వారు ఇచ్చిన పట్టుచీరను తాకట్టు పెట్టి ఆ ఫీజు కట్టింది. తల్లి పడిన ఆ కష్టాన్ని చూసిన కొడుకు పట్టుదలతో చదివి బారిస్టర్ అయ్యారు. పత్రికా సంపాదకుడిగా, స్వాతంత్ర్య సమరయోధుడిగా బ్రిటిష్ వారిని ఎదిరించి నిలిచారు. స్వాతంత్ర్యం వచ్చాక సమైక్య ఆంధ్ర రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రి అయ్యారు. ఆయనే మన టంగుటూరి ప్రకాశం పంతులు గారు. తల్లిదండ్రుల త్యాగాల వల్లే మనం ఈ రోజు ఈ స్థాయిలో ఉన్నామని, వారి కలలను నిజం చేయాల్సిన బాధ్యత మీపై ఉందని" లోకేశ్ విద్యార్థులకు హితవు పలికారు.

**పాఠశాలల్లో రాజకీయాలకు ఫుల్ స్టాప్..:** విద్యావ్యవస్థను రాజకీయాలకు అతీతంగా తీర్చిదిద్దుతున్నామని లోకేశ్ స్పష్టం చేశారు. "పాఠశాలల్లో రాజకీయాలు ఉండకూడదన్నది మా ప్రభుత్వ విధానం. అందుకే ఇప్పుడు ఏ పాఠశాలలోనూ ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి లేదా నా ఫొటోలు కనిపించవు. పాఠశాల భవనాలకు పార్టీ రంగులు లేవు, రాజకీయ కార్యక్రమాలు లేవు. విద్యార్థులకు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి పేరుతో స్టూడెంట్ కిట్స్, డొక్కా సీతమ్మ గారి పేరుతో సన్న బియ్యంతో నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందిస్తున్నాం" అని వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అనేక సంస్కరణలు తీసుకొచ్చామని, వన్ క్లాస్ - వన్ టీచర్ విధానం, క్లిక్కర్ టెక్నాలజీ, పారదర్శక ఉపాధ్యాయ బదిలీలు, పాఠశాలలకు స్టార్ రేటింగ్స్ వంటివి అమలు చేస్తున్నామని తెలిపారు.

**పవనన్న సలహాలు ఇస్తున్నారు...:** విద్యావ్యవస్థలో సంస్కరణల కోసం డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నిరంతరం సలహాలు, సూచనలు ఇస్తున్నారని లోకేశ్ తెలిపారు. "పవనన్నతో స్కూళ్ల స్థితిగతులపై చర్చిస్తున్నాం. మేమంతా ఒక టీమ్గా పనిచేస్తున్నాం. మేం యువకులం, ఉత్సాహవంతులం. మేం మిసైల్స్ అయితే, మాకు ముఖ్యమంత్రి చంద్రబాబు గారు జీపీఎస్ లాంటి వారు. ఆయన మాకు దిశానిర్దేశం చేస్తారు" అని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, క్వాలిఫైడ్ టీచర్లు, ఉచిత పుస్తకాలు, యూనిఫాంలతో పాటు ఆటలు, యోగా వంటి అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని, ఏపీ ప్రజలు గర్వపడేలా విద్యావ్యవస్థను తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ ఉన్నతాధికారులు కోన శశిధర్, విజయరామరాజు, బి.శ్రీనివాసరావు, స్థానిక ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ, జిల్లా కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**ప్రభుత్వ పాఠశాలలపై చిన్నచూపు వద్దన్న లోకేశ్..:** ప్రభుత్వ పాఠశాలల పట్ల సమాజంలో, ముఖ్యంగా తల్లిదండ్రుల్లో ఉన్న చిన్నచూపు ధోరణి మారాలని, వారి మైండ్‌సెట్ మారినప్పుడే విద్యావ్యవస్థ బలోపేతం అవుతుందని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ అన్నారు. పాఠశాలల్లో రాజకీయాలకు ఏమాత్రం తావులేదని స్పష్టం చేసిన ఆయన, 2029 నాటికి ఆంధ్రప్రదేశ్ విద్యావ్యవస్థను దేశంలోనే ప్రథమ స్థానంలో నిలబెట్టడమే తమ ప్రభుత్వ లక్ష్యమని పునరుద్ఘాటించారు. పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండ నియోజకవర్గం భామినిలోని ఏపీ మోడల్ స్కూల్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి ఆయన 'మెగా పీటీఎం 4.0' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. "ప్రభుత్వ బడులపై కొంతమందికి చిన్నచూపు ఉంది. ఆ ఆలోచనా ధోరణి మారాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ముఖ్యమంత్రి చంద్రబాబు గారు రాబోయే మూడేళ్లలో 'ఏపీ మోడల్ ఎడ్యుకేషన్' సాధించాలని ఆదేశించారు. ఆయన ఆదేశాలకు అనుగుణంగా, టెక్నాలజీని జోడించి మెరుగైన విద్యను అందిస్తాం. 2029 కల్లా రాష్ట్ర విద్యారంగాన్ని నెంబర్ 1 స్థానానికి తీసుకెళ్లే బాధ్యత నేను తీసుకుంటా" అని ధీమా వ్యక్తం చేశారు. దేశ భవిష్యత్తు తరగతి గది నుంచే రూపుదిద్దుకుంటుందని ముఖ్యమంత్రి బలంగా విశ్వసిస్తారని లోకేశ్ తెలిపారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు, దాతలు, ప్రజా ప్రతినిధులు అందరినీ బడితో అనుసంధానం చేయాలనే లక్ష్యంతోనే 'మెగా పీటీఎం' కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. బాపట్ల, సత్యసాయి జిల్లాల తర్వాత ఇప్పుడు పార్వతీపురం మన్యం జిల్లాలో ఈ కార్యక్రమం నిర్వహించడం ద్వారా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల విద్యపై సమానంగా దృష్టి సారించామని వివరించారు. విద్యతో పాటు విద్యార్థులకు నైతిక విలువలు కూడా ఎంతో ముఖ్యమని లోకేశ్ నొక్కిచెప్పారు. "పిల్లల భవిష్యత్తుకు చదువు ఒక్కటే సరిపోదు, నైతిక విలువలు చాలా అవసరం. అందుకే ప్రముఖ ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావు గారిని నైతిక విలువల సలహాదారుగా నియమించాం. ఆయన విద్యార్థుల కోసం ప్రత్యేకంగా పుస్తకాలు రూపొందిస్తున్నారు. 6 నుంచి 10వ తరగతి పిల్లలకు నైతిక విలువలపై పాఠాలు చెబుతున్నాం" అని తెలిపారు. ఇటీవల పుట్టపర్తిలో సత్యసాయి బాబా శతదినోత్సవ వేడుకల్లో వేలాది మంది విద్యార్థులు చూపిన క్రమశిక్షణ, పరిశుభ్రతను స్ఫూర్తిగా తీసుకుని మన పాఠశాలలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఉత్తరాంధ్ర ముద్దుబిడ్డ, ప్రముఖ కథా రచయిత కీ.శే. కాళీపట్నం రామారావు (కారా) మాస్టారు చెప్పిన 'సామాజిక రుణం' అనే మాటను లోకేశ్ గుర్తుచేశారు. "మనం తల్లి, తండ్రి, గురువు రుణాలతో పాటు సమాజ రుణం కూడా తీర్చుకోవాలి. మనమంతా కలిసి బడిని బాగుచేయడం ద్వారా ఆ సామాజిక రుణం తీర్చుకుందాం" అని ఆయన పిలుపునిచ్చారు.

## ఒక్కోసారి ఉపాధ్యాయులను చూస్తే

# నాకు బాధేస్తుంది

అని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. విద్యార్థులు తమ గురువుల కష్టాన్ని అర్థం చేసుకోవాలని, వారి పట్ల గౌరవంగా మెలగాలని సూచించారు. పల్నాడు జిల్లా చిలకలూరిపేటలోని శ్రీ శారద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన మెగా పేరెంట్ - టీచర్స్ మీటింగ్ (ఆత్మీయ సమావేశం)లో పవన్ కల్యాణ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "ఉపాధ్యాయులు కొన్నిసార్లు విసుక్కుంటారు, అవసరమైతే చిన్న దెబ్బ వేస్తారు. మనం వారి చేత దెబ్బ కొట్టించుకోకుండా వినయంగా ఉంటే, వాళ్ళకి సగం బరువు తగ్గించినవాళ్లం అవుతాం. జీవితంలో ఉన్నత స్థానానికి రావాలంటే గురువుల దీవెనలు ఎంతో అవసరం" అని విద్యార్థులకు హితవు పలికారు. తల్లిదండ్రుల తర్వాత విద్యార్థుల జీవితంలో ఉపాధ్యాయులదే కీలక స్థానమని, అలాంటి గురువులు దైవసమానులని కొనియాడారు. ఆడపిల్లలను కొంతవరకే చదివించి పెళ్లి చేసేయాలనే ఆలోచనను తల్లిదండ్రులు వీడాలని సూచించారు. జుబేదా, రిహానా వంటి చిన్నారుల మేధస్సు దేశానికి ఎంతగానో ఉపయోగపడుతుందని, ఈ విషయాన్ని తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు వివరించాలని కోరారు. శారీరక దారుఢ్యానికి వ్యాయామం ఎంత అవసరమో, మానసిక దారుఢ్యానికి పుస్తకాలు చదవడం కూడా అంతే ముఖ్యమని పవన్ కల్యాణ్ నొక్కిచెప్పారు. ఒక లక్షమంది మెదళ్లను కదిలించే శక్తి చదువుకు ఉంది" అని వ్యాఖ్యానించారు. ఇటీవల పిఠాపురం స్కూల్లో ఇద్దరు విద్యార్థుల మధ్య జరిగిన చిన్న గొడవను కొందరు రాజకీయ లబ్ధి కోసం కుల గొడవగా చిత్రీకరించే ప్రయత్నం చేశారని, అందుకే పిల్లల విషయంలో తల్లిదండ్రుల ప్రమేయం చాలా అవసరమని స్పష్టం చేశారు. ఆడపిల్లలకు చదువుతో పాటు ఆత్మరక్షణ విద్యలు కూడా అవసరమని, మార్షల్ ఆర్ట్స్ నేర్పిస్తున్న ఉపాధ్యాయురాలు గౌస్యను ప్రత్యేకంగా అభినందించారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారా విద్యార్థులకు నాణ్యమైన, బలవర్ధకమైన ఆహారం అందిస్తున్నామని తెలిపారు. అంతేకాదు, పాఠశాలకు గది నిండా పుస్తకాలు, 25 కంప్యూటర్లతో ఒక లైబ్రరీని ఏర్పాటు చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

## తక్కువ సమయమైనా

# ఇష్టపడి చదవాలి

నారా లోకేశ్‌తో కలిసి ఆయన 'గ్యారంటీడ్ ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ (ఎఫ్ఎల్ఎన్)', 'క్లిక్కర్' విధానాలకు శ్రీకారం చుట్టారు.

**విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో ముఖాముఖి**

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో నేరుగా సంభాషించారు. గ్యారంటీడ్ ఎఫ్ఎల్ఎన్ యాప్ పనితీరును మంత్రి లోకేశ్ సీఎంకు వివరించారు. ఈ యాప్ ద్వారా విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను, వారి ప్రోగ్రెస్ రిపోర్టులను చంద్రబాబు పరిశీలించారు. అనంతరం తరగతి గదిలో వీడియో ప్రదర్శించి 'క్లిక్కర్' విధానం ద్వారా విద్యార్థుల అభ్యసన స్థాయిని అంచనా వేశారు. ఈ విధానం కోసం 2,300 వీడియోలు సిద్ధం చేసినట్లు మంత్రి లోకేశ్ తెలిపారు. కార్యక్రమంలో భాగంగా సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ పాఠశాలలోని స్పోర్ట్స్ రూమ్, స్కిల్ అండ్ లెర్నింగ్, స్టెమ్ ల్యాబ్‌లను సందర్శించి విద్యార్థుల ఆవిష్కరణలను, ప్రాజెక్టులను ఆసక్తిగా తిలకించారు. అనంతరం 9వ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులతో ముఖాముఖి నిర్వహించి, పాఠశాల పనితీరు, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం నాణ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. నైతిక విలువలు, పరిసరాల పరిశుభ్రత, ఆత్మరక్షణపై ఆకట్టుకున్న విద్యార్థుల ప్రదర్శనలు. మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు జి.బాబురావు పాఠశాల వార్షిక నివేదికను సమర్పించారు. అనంతరం 6వ తరగతి విద్యార్థి కేదార్ సాయి నైతిక విలువలను పద్యాల రూపంలో చెప్పడం ఆకట్టుకుంది. పరిసరాల పరిశుభ్రత, స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర, నెలసరి సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, బాల్య వివాహాలపై ఇంటర్ సెకండియర్ విద్యార్థిని సీహెచ్ శోభారాణి ప్రసంగం అందరినీ ఆలోచింపజేసింది. అనంతరం బాలికల ఆత్మరక్షణను వివరిస్తూ 6 నుంచి 12వ తరగతి విద్యార్థినులు బేసిక్ సెల్ఫ్ డిఫెన్స్ టెక్నిక్స్ ను పదర్శించారు. అనంతరం విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ రాష్ట్ర కార్యదర్శి కోన శశిధర్, కమిషనర్ విజయరామరాజు, సమగ్రశిక్ష స్టేట్ ప్రాజెక్టు డైరక్టర్ బి.శ్రీనివాసరావు, స్థానిక ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ, మన్యం జిల్లా కలెక్టర్ ఎన్. ప్రభాకర్ రెడ్డి, భామిని ఆదర్శ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.బాబూరావు, పాఠశాల ఎస్ఎంసీ ఛైర్మన్ వానపల్లి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మొదటి పేజీ తరువాయి

# ఆంక్షలున్నప్పటికీ.. ఇంధన సరఫరా కొనసాగిస్తాం

విశ్వాసం వ్యక్తం చేశారు.

ఇరు దేశాల ద్వైపాక్షిక వాణిజ్యం 2030 నాటికి 100 బిలియన్ డాలర్లకు చేరుతుందని పుతిన్ ఆశాభావం వ్యక్తం చేశారు. రక్షణ సహకారాన్ని కూడా మరింత విస్తరిస్తామని తెలిపారు. రష్యా దృష్టి పెట్టాల్సిన కీలక సవాళ్ల గురించి మోదీ తనతో చర్చించారని.. భారత్-యురేషియా ఆర్థిక సంఘం మధ్య స్వేచ్ఛా వాణిజ్య మండలాన్ని సృష్టించడం వంటి వాణిజ్య సంబంధాలను బలోపేతం చేయడానికి ప్రయత్నాలు కొనసాగుతున్నాయన్నారు. అంతే కాకుండా భారత్-రష్యా క్రమంగా చెల్లింపుల కోసం తమ జాతీయ కరెన్సీలను ఉపయోగించే దిశగా కదులుతున్నాయని.. దాదాపు 96 శాతం వాణిజ్య చెల్లింపులు జాతీయ కరెన్సీలలోనే జరుగుతున్నాయన్నారు.

**ఉగ్రవాదంపై పోరుకు కలిసి నడుస్తాం: ప్రధాని మోదీ**

మీడియా సమావేశంలో మోదీ మాట్లాడుతూ.. ఉగ్రవాదంపై పోరుకు భారత్- రష్యా కలిసి నడుస్తాయన్నారు. ఇటీవల పహల్గాంలో జరిగిన దాడికి, గతేడాది రష్యా రాజధాని మాస్కోలోని క్రాకస్ సిటీ కాన్సర్ట్ హాల్లో జరిగిన దాడికి మూల కారణం ఉగ్రవాదమేనని అన్నారు. మానవత్వ విలువలపై చేస్తున్న ఈ ప్రత్యక్ష దాడులకు వ్యతిరేకంగా ఉగ్రవాదంపై పోరుకు ఇరుదేశాలు ఏకమైనట్లు తెలిపారు. భారత్, రష్యా, యూఎన్, జీ20, బ్రిక్స్ వేదికలు సన్నిహిత సహకారాన్ని కలిగి ఉన్నాయని.. ఈ వేదికలన్నింటిలో ఉగ్రవాదానికి వ్యతిరేకంగా సహకారాన్ని కొనసాగిస్తామన్నారు.

# శ్రీశైలం డ్యాంకు పొంచి ఉన్న పెను ప్రమాదం..

జూన్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నియమించిన నిపుణుల కమిటీ, తాజాగా నిర్వహించిన అండర్ వాటర్ పరిశీలన అనంతరం తన నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. డ్యాం నుంచి విడుదలయ్యే నీటి ప్రవాహ వేగానికి ప్లంజ్పూల్లో 35 నుంచి 45 మీటర్ల లోతైన గొయ్యి ఏర్పడినట్లు కమిటీ గుర్తించింది. డ్యాం అప్రాన్ (కాంక్రీట్ పునాది) ముగిసిన 15 మీటర్ల తర్వాత మొదలైన ఈ గొయ్యి, సుమారు 150 మీటర్ల వరకు విస్తరించింది. దీనివల్ల డ్యాం అప్రాన్కు తీవ్ర ముప్పు వాటిల్లింది. అప్రాన్ కింద 4 మీటర్ల లోతైన రంధ్రం ఏర్పడి, అది డ్యాం వైపు 14-15 మీటర్ల వరకు విస్తరించింది. దీంతో అప్రాన్లోని సగభాగం ఎలాంటి ఆధారం లేకుండా గాల్లో వేలాడుతున్నట్లు నిపుణులు తేల్చిచెప్పారు. డ్యాం పునాదుల కంటే ఎక్కువ లోతులో ఈ గొయ్యి ఉండటం అత్యంత ఆందోళన కలిగించే విషయం. 2018లో నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఓషనోగ్రఫీ అధ్యయనంలో గొయ్యి లోతు 32 మీటర్లు ఉండగా, ఇప్పుడు అది 45 మీటర్లకు చేరడం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోంది. అప్రాన్ రక్షణ కోసం ఏర్పాటు చేసిన 62 స్టీల్ సిలిండర్లలో చాలావరకు దెబ్బతిన్నాయని, ఐదు సిలిండర్లు ఇప్పటికే వరదల్లో కొట్టుకుపోయాయని నివేదికలో పేర్కొన్నారు. విశాఖకు చెందిన సీలైన్ ఆఫ్షోర్ డైవింగ్ సంస్థ సహకారంతో జరిగిన ఈ అధ్యయనం తర్వాత, డ్యాంకు తక్షణమే మరమ్మతులు చేపట్టాలని నిపుణుల కమిటీ గట్టిగా సిఫార్సు చేసింది. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించింది.

## ప్రభుత్వ గుత్తాధిపత్యమే కారణం..

# ఇండిగో విమాన సర్వీసులపై రాహుల్

మేరకు శుక్రవారం ఆయన ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. ప్రభుత్వ గుత్తాధిపత్యమే ఇండిగో విమానాల రద్దు, ఆలస్యాలకు ప్రధాన కారణాలన్నారు. ఎప్పటిలాగానే ఈ నిస్సహాయతకు సాధారణ పౌరులే మూల్యం చెల్లిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా ఇలాంటివి మరోసారి జరగకుండా ఉండేందుకు విమానయాన రంగంతో సహా అన్నింట్లోనూ న్యాయమైన పోటీ ఉండాలని పిలుపునిచ్చారు. మ్యాచ్ఫిక్సింగ్, గుత్తాధిపత్యాలు కాదంటూ మండిపడ్డారు. ఈ అంశంపై పార్లమెంటులో చర్చ జరపాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. శివసేన యూబీటీ ఎంపీ ప్రియాంక చతుర్వేది రాజ్యసభలో పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్నాయుడుకు నోటీసులు ఇచ్చారు. ఇండిగో విమానాల్లో అంతరాయం వల్ల దేశవ్యాప్తంగా అనేకమంది ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. వేల మంది ప్రయాణికులు ఎయిర్పోర్టులో చిక్కుకుపోయి తీవ్ర అవస్థలు పడుతున్నారన్నారు. విమానాశ్రయాల కార్యకలాపాలు కూడా దెబ్బతిన్నాయన్నారు. దీనిపై తక్షణమే ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని, ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని కోరారు. గత మూడు రోజులుగా ఇండిగో విమానాల సర్వీసుల్లో గందరగోళం కొనసాగుతుంది. నిర్వాహణలోపాల వల్ల అనేక విమానాల రద్దు, ఆలస్యం కావడంతో ప్రయాణికులు ఎయిర్పోర్టులోనే పడిగాపులు కాస్తున్నారు. శుక్రవారం కూడా మరో 400కి పైగా విమాన సర్వీసులను రద్దు చేసింది.

# రైతులను మోసం చేసిన చరిత్ర జగన్‌ది

టన్నులు కొనుగోలు చేస్తే, తాము ఈ ఏడాది ఇప్పటికే 14 లక్షల టన్నుల ధాన్యం సేకరించామని తెలిపారు. తాము నేరుగా 6.97 లక్షల మంది రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేశామని, వైసీపీ హయాంలో దళారులకే పెద్దపీట వేశారని ఆరోపించారు. 'దీపం-2' పథకం గురించి మాట్లాడే అర్హత జగన్కు లేదని మనోహర్ అన్నారు. తాము ఇచ్చిన హామీ మేరకు అర్హులైన 2.85 కోట్ల మంది లబ్ధిదారులకు మూడు విడతల్లో ఉచిత గ్యాస్ సిలిండర్లు అందించామని, ఇందుకోసం రూ.2,406 కోట్లు ఖర్చు చేశామని లెక్కలతో సహా వివరించారు. తుపాన్ల సమయంలో ప్యాలెస్కే పరిమితమైన జగన్కు, క్షేత్రస్థాయిలో పర్యటించిన పవన్ కల్యాణ్కు ఉన్న తేడాను ప్రజలు గమనించాలని కోరారు. వైసీపీ పాలనలో రైతులు పడిన ఇబ్బందులను ప్రజలు మర్చిపోలేదని, వాస్తవాలను గ్రహించి నిర్ణయం తీసుకోవాలని మనోహర్ విజ్ఞప్తి చేశారు.

# పిల్లల భవిష్యత్తు కోసం తల్లితండ్రులు రోజుకు పది నిమిషాలైనా కేటాయించండి: స్పీకర్







**గోలుగొండ, సిటిజన్ టైమ్స్, డిసెంబర్ 05**

విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు తమ బిజీ లైఫ్ లో కూడా కనీసం రోజుకు పది నిమిషాల సమయాన్ని పిల్లల కోసం కేటాయించాలని ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు హితవు పలికారు. శుక్రవారం అనకాపల్లి జిల్లా, గోలుగొండ మండలం, జోగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన "మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ.. మనిషి జీవితంలో విద్య చాలా ముఖ్యమని, చదువు ఉన్నవాడికి, లేనివాడికి ఆలోచనా విధానంలో చాలా తేడా ఉంటుందని అన్నారు. ఈ ప్రాంత బిడ్డలు చదువులో రాణించాలన్నదే తన తపన అని, అందుకే నర్సీపట్నంలో 1983 నుండే హైస్కూళ్లు, డిగ్రీ, పాలిటెక్నిక్, ఇంజనీరింగ్ వంటి విద్యాసంస్థలను తీసుకువచ్చినట్లు గుర్తు చేశారు. పిల్లల చదువు బాధ్యత కేవలం టీచర్లదే కాదని, టీచర్లు 50 శాతం విద్యాబుద్ధులు నేర్పిస్తే, మిగతా 50 శాతం బాధ్యత తల్లిదండ్రులదేనని ఆయన స్పష్టం చేశారు. చాలామంది తల్లిదండ్రులు పిల్లలను స్కూల్ కు పంపించి తమ బాధ్యత తీరిపోయిందని అనుకుంటున్నారని, అది సరైన పద్ధతి కాదన్నారు. తల్లిదండ్రులు ఎంత బిజీగా ఉన్నా, ఉదయం లేదా సాయంత్రం పిల్లలను దగ్గర కూర్చోబెట్టుకుని.. చదువు ఎలా సాగుతోంది? ఏ సబ్జెక్టులో వెనుకబడి ఉన్నారు? అని అడిగి తెలుసుకోవాలని సూచించారు. ముఖ్యంగా ఇంట్లో పిల్లలు చదువుకునే సమయంలో టీవీలు చూడవద్దని కోరారు. విద్య అంటే కేవలం మార్కులు, ర్యాంకులు కాదని.. మంచి విలువలతో కూడిన బాధ్యతను నేర్పించడమే నిజమైన విద్య అని అన్నారు. మార్కులు పరీక్షలను పాస్ చేయిస్తాయి, కానీ విలువలు జీవితాన్ని పాస్ చేయిస్తాయని హితవు పలికారు. పిల్లలపై ఒత్తిడి తీసుకురావద్దని, వారికి డాక్టర్, ఇంజనీర్, టీచర్, స్పోర్ట్స్ ఇలా ఏ రంగంలో ఆసక్తి ఉంటే ఆ రంగంలోనే ప్రోత్సహించాలని తెలిపారు. విద్యార్థులకు శారీరక దృఢత్వం కూడా ముఖ్యమని, ఇందుకోసం స్థానికంగా ఉన్న 8 హైస్కూల్స్ లో ప్లే గ్రౌండ్స్ అభివృద్ధికి, క్రీడా సామగ్రికి అవసరమైన సహాయం అందిస్తానని స్పీకర్ హామీ ఇచ్చారు. నేటి విద్యార్థులు అమెరికా, లండన్ వంటి దేశాల్లో రాణిస్తున్నారని, మన పిల్లలు కూడా ప్రపంచ స్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. అంతకుముందు పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను స్పీకర్ ఆసక్తిగా తిలకించారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్చార్జ్ సూర్యచంద్ర, ఎమ్మార్వో రామారావు, టిడిపి పార్టీ సీనియర్ నాయకులు అడిగర్ల నాని బాబు, మండల పార్టీ ప్రెసిడెంట్ వేణు, స్థానిక ప్రజాప్రతినిధులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## తాటితురు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా మెగా పేరెంట్స్ మీటింగ్



**భీమిలి రూరల్ సిటిజెన్ టైమ్స్ డిసెంబర్ 05:**

భీముని పట్నం మండలం తాటితూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మెగా పేరెంట్స్ మీటింగ్ కు విద్యార్థులు తల్లిదండ్రులు హాజరై ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సిరిగిడి ఈశ్వరరావు సంతోష్ మాట్లాడుతూ విద్యార్థులు ఇప్పటినుంచే కష్టపడే తత్వం అలవర్చుకోవాలని చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని తల్లిదండ్రులకు కూడా ఇంటి దగ్గర పిల్లల పట్ల బాధ్యతగా ఉండాలని చెప్పారు . దాత కోట మహంతి వెంకటాచలం 253 మంది విద్యార్థులకు 13 వేలు ఖర్చులతో విద్యార్థులకు ఐడి కార్డులు అందజేశారు. ఐడి కార్డులు అందజేసిన దాతకి ఉపాధ్యాయులు తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి..శ్రీనివాసరావు. గ్రామ టిడిపి అధ్యక్షుడు కొమర. రాము. ఉప సర్పంచ్ కె.శ్రీనివాసరావు. ఎస్ అప్పలరాజు. బి సోమేశ్వరరావు ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఫుట్ బాల్ పోటీలకు ఎంపికైన సన్ స్కూల్ విద్యార్థి



**భీమిలి సిటిజెన్ టైమ్స్ డిసెంబర్ 05**

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో,ఏ యు గ్రౌండ్స్ విశాఖపట్నం లో,విశాఖ ఉమ్మడి జిల్లాస్థాయి 17 సంవత్సరాలలోపు బాల బాలికలకు నిర్వహించిన ఫుట్ బాల్ పోటీలలో 10 వ తరగతి విద్యార్థి చేట్ల కార్తీక్ సన్ స్కూల్ నుండి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అయ్యాడు. ఈ విద్యార్థి తేది.07.12.2025 నుండి తేది.09.12.2025 వరకు పలనాడు, గుంటూరు జిల్లాలో జరగబోవు రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనడం జరుగుతుందని తెలియజేస్తూ,విద్యార్థికి సన్ స్కూల్ డైరెక్టర్ కైతపల్లి శ్రీనివాసరావు అభినందనలు తెలియజేశారు.

## చిట్టీవలస బాలికల ఉన్నత పాఠశాలలో మెగా పేరెంట్స్ మీటింగ్



**తగరపువలస సిటిజెన్ టైమ్స్ డిసెంబర్ 05:**

రాష్ట్ర ప్రభుత్వం మెగా పేరెంట్స్ – టీచర్స్ మీటింగ్ ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేయడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయిని టి.శివ జ్యోతి అధ్యక్షతన జరిగిన సమావేశానికి విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు. ముఖ్యఅతిథిగా ఒకటో వార్డు కార్పొరేటర్ అక్రమాన్ని పద్మావతి రామనాయుడు పాల్గొని, ఆయన మాట్లాడుతూ బాలికలు అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలని తల్లిదండ్రులు బాలిక విద్యను ప్రోత్సహించాలని చెప్పారు. ఈ మీటింగ్ కు ఒకటో వార్డు కూటమి నాయకులు పాల్గొన్నారు. తమ్మిన సూరిబాబు మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో క్రమశిక్షణతో ఉండాలని సూచించారు. బాలికలు అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలని అలాగే ఉపాధ్యాయుల కృషిని అభినందించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ సభ్యురాలు ఆధ్వర్యంలో బాల్యవివాహాలు చట్టపరంగా నేరమని విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో విద్యార్థులు సాంస్కృతిక నృత్య ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో పెట్టా సురేష్, పరిమిని భువనేశ్వరి, ఉప్పాడ నాగేశ్వరరావు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## భీమిలిలో బోసిపోయినా మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ అగ్రహించిన మ్మెల్యే గంట

**భీమిలి సిటిజెన్ టైమ్స్ డిసెంబర్ 05**

రాష్ట్రము ప్రభుత్వం ప్రతిష్టంకంగా నిర్వహించిన మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ విద్యార్థుల తల్లిదండ్రులు లేకపోవడం విశేషం. భీమిలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు జూనియర్ కళాశాలలో జరిగిన మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ కు గంట శ్రీనివాస్ హాజరైయ్యారు. ఈ మీటింగ్ కి 400 మంది విద్యార్థులు ఉండగా 50 వరకు తల్లిదండ్రులు రావటం ఉపాధ్యాయులు నిర్లక్ష్యం అని గంట శ్రీనివాస్ అన్నారు. శాసన సభ్యులు సొంత నియోజకవర్గం లో ఇంతలా మీటింగ్ ఫెయిల్యూర్ అవ్వటం వలన గంట శ్రీనివాస్ రావు అధికారులు పైన ఆగ్రహం వ్యక్తం చేశారు.

## అవంతిలో అంగరంగ వైభవంగా అంబళం పూజ



**తగరపువలస సిటిజెన్ టైమ్స్ డిసెంబర్ 05**

తగరపువలస అవంతి ఇంజినీరింగ్ కళాశాలలో నిత్య దైవా ఆధ్యాత్మిక ఆరాధికుడు ముత్తం శెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అంబళం పూజ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. అంబళం పూజ లో బాగంగా విద్యుత్ దీపాలతో – పుష్పాలతో స్వామి వారి మండపాన్ని అంగరంగ వైభవంగా అలంకరించారు. బ్రహ్మశ్రీ ప్రవీణ్ కుమార్ నంబూద్రి (కేరళ తంత్రి) వారు ముత్తంశెట్టి శ్రీనివాసరావు తో వేద మంత్రాలు మధ్య పలు రకాల ద్రవ్యాలు తో పాటు పలు రకాల పుష్పాలతో,పసుపు కుంకుమ లతో అయ్యప్ప స్వామి వారికి ప్రత్యేక అలంకరణ చేసి పూజాభిషేకాలు చేయించారు. శీరస్తు భజన మండలి తులసి దాస్ వారు ఆలపించిన భజన కీర్తనలు తో పూజా ప్రాంగణం అంతా పులకించి పోగా చుట్టు పక్కల ప్రాంతాల నుంచి అదిక సంఖ్య లో వచ్చిన భక్తులు ఆధ్యాత్మికలో పుణీతులు అయినారు. కార్యక్రమం ను ఉద్దేశించి అవంతి మాట్లాడుతూ చరిత్ర లో ఆచారాలను మించిన దర్మాలు లేవని అన్నారు.కార్తీక మాసం వచ్చింది అంటే చాలు అయ్యప్ప స్వామి లకు ప్రత్యేక పండుగ వాతావరణం సంతరించుకున్నట్లే అని,ఆధ్యాత్మిక సేవలో నేటికి ఇరవై సంవత్సరాల కాలం నుంచి అయ్యప్ప స్వామి మాలాదారణ దీక్షలో కొనసాగడం జరిగింది. అని,అంబళం పూజ అనేది ముఖ్యంగా అయ్యప్ప స్వామి భక్తులు నిర్వహించే ఒక ప్రత్యేక మైన పూజ నలభై ఒక్క రోజుల పాటు భక్తులు అత్యంత నిష్ట భక్తి శ్రద్ధలతో పూజలు స్వామి వారికి నిర్వహిస్తారని అని,మానవ జీవితంలో ఎన్ని సిరి సంపదలు ఉన్నా ఆధ్యాత్మికత ను మించినది ఏమి లేదని,దాని సాటి మరేది రాదని అన్నారు.అన్ని కలిగి ఉన్న నా జీవితంలో దైవ ఆధ్యాత్మికత కే తొలి ప్రాధాన్యత ఇస్తానని అన్నారు. అనంతరం అవంతి ఏర్పాటు చేసిన అయ్యప్ప స్వామి వారి బిక్ష లో స్వామి – భవాని – శివ భక్తులు పాల్గొని స్వామి వారి మెండైన ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమం లో అవంతి విద్యా సంస్థల చైర్మన్ ముత్తంశెట్టి శ్రీనివాసరావు – ప్రెసిడెంట్ జ్ఞానేశ్వరి – వైస్ ప్రెసిడెంట్ శివ నందీష్ బాబు – ప్రదాన కార్యదర్శి డా.ప్రియాంక – మెసేజింగ్ డైరెక్టర్ శ్రావణ్ కుమార్ – కోడలు శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

## నందివలస పాఠశాలలో తల్లి, దండ్రులు ఆత్మీయ సమావేశం ఘనంగా





**అరకు, సిటిజన్ టైమ్స్, డిసెంబర్ 05:**

అల్లూరిసీతరామరాజు జిల్లా, అరకువేల్లి మండలం, మాదల పంచాయతీ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నందివలస పాఠశాలలో 'పేరెంట్స్ డే 'మీటింగ్ జరిగింది. ఈ మీటింగ్ లో తల్లి, దండ్రులు చాలా ఎక్కువ మంది పాల్గోనడం జరిగింది. పాఠశాల ఉపధ్యాయులు మాట్లాడుతూ పిల్లలు చదువు తోనే జీవితలు మారుతాయాన్ని, పిల్లలని రోజు పాఠశాలకు తయారు చేసి పంపించే భాద్యత మీది అని స్కూల్ విడిచి పెట్టిన తరువాత పిల్లలకు హోమ్ వర్క్ అనేది ఇంట్లో తల్లి, దండ్రులు చేయించాలి. ఫోన్ లు పిల్లలకు ఇవ్వదు అని పిల్లలు పాడైపోతారు అని తెలియపర్చారు. పేదరికం నుంచి బయట పడేది ఒక్క చదువు మాత్రమే ఆ చదువు ను ఇవ్వవలసిన భాద్యత మీదే మీ తల్లి, తండ్రులు రైతులు మీరు రైతులు కానీ మీ పిల్లలు కూడా రైతులు కాకూడదు అని ఉపాధ్యాయులు తల్లి,దండ్రులు లకు తెలియపర్చారు. మీ భాద్యత మీరు తీసుకొంటే పాఠశాలకు వచిన్న తరువాత పిల్లలు చదువు భాద్యత మాది అని ఉపాధ్యాయులు తెలియపర్చారు. అలాగే స్థానిక సర్పంచ్ వంతల శ్రీనివాస్ రావు మాట్లాడుతూ చదువు లేకపోతే తల్లీ, దండ్రులు సంపదించి ఉన్న చిన్న చిన్న ఆస్తులను కూడా చెడు అలవాట్లు, మత్తు పదార్థాలకు బానిసలుగా మారి అమ్ము కొని రోడ్డు పాలవతారు అని చదువు ఉంటే జ్ఞానులు అవుతారు బతుకు విలువ ఏంటో తెలిసి వస్తుంది అని తెలియపర్చారు. పంచాయతీ సెక్రటరీ మాట్లాడుతు అంబేద్కర్ మురికి కోలని లో పుట్టి పెరిగి రాజ్యాంగని సృష్టించిన గొప్ప మహాన్ బావుడు అయ్యారు అది ఒక్క చదువు వల్లే జరిగింది అని పంచాయతీ సెక్రటరీ మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు, పిల్లలు, తల్లీ, దండ్రులు, స్థానిక సర్పంచ్, పంచాయతీ సెక్రటరీ, గ్రామస్తులు, ఇతరులు కూడా పాల్గోన్నారు.

## తాళ్లవలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మెగా టీచర్ పేరెంట్స్ మీటింగ్



**తగరపువలస సిటిజెన్ టైమ్స్ డిసెంబర్ 05:**

తగరపువలస భీముని పట్నం మండలం రాజుల తాళ్లవలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మెగా పేరెంట్స్ మీటింగ్ కు విద్యార్థులు తల్లిదండ్రులు హాజరై ప్రధానోపాధ్యాయులు ఏ.రమేష్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. డి.ఎ.ఎ.న్ రాజు మాట్లాడుతూ విద్యార్థులు ఇప్పటినుంచే కష్టపడే తత్వం అలవర్చుకోవాలని పిల్లల పట్ల తల్లిదండ్రులు బాధ్యతగా ఉండి పిల్లలను టీవీలు కు సెల్ ఫోన్లు కు దూరంగా ఉంచి చదివించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బుద్ధరాజు సత్యనారాయణ రాజు ఎంపీటీసీ కోరాడ రమణ. ఉపాధ్యాయులు బాలరాజు రెడ్డివిద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## క్రికెటర్ కరుణకుమారి పాఠశాలకు దివిస్ చేయూత

**తగరపువలస సిటిజెన్ టైమ్స్ డిసెంబర్ 05**



తగరపువలస దివిస్ లేబరేటరీ యాజమాన్యం అంధ మహిళల – 20 ప్రపంచ కప్ క్రికెట్ పోటీల్లో రాణించి భారతదేశానికి కప్ తీసుకురావడంతో రాష్ట్రానికి విశాఖ ప్రాంతానికి కీర్తి ప్రతిష్టలు తెచ్చిన కరుణ కుమారినీ దివిస్ యాజమాన్యం అభినందించింది. క్రికెటర్ కరుణకుమారి దృష్టి మాంద్యం వల్ల తమ గ్రామంలోని పాఠశాలలో ఏడవ తరగతి చదువు ఆపేయడం జరిగింది. చదువుపై తనకున్న ఆసక్తినీ పాఠశాల సిబ్బంది గమనించి అంధ బాలికల ఆశ్రమ పాఠశాలలో 8వ తరగతికి అడ్మిషన్ ఇచ్చారు. బాలికల ఆశ్రమ పాఠశాలలో 8వ తరగతి నుండి చదువుతో పాటు ఆటపాటల్లో చురుగ్గా పాల్గొనేది. ఈ పాఠశాలలో రెగ్యులర్ పిఈటి లేకపోవడంతో దివిస్ యాజమాన్యం పిఈటిని నియమించి పాఠశాలలో ఉన్న విద్యార్థుల ఆసక్తులను గమనించి పలు అంశాలలో పిఈటి సత్యవతి తర్ఫీదునిచ్చారు. దీనిలో భాగంగానే కరుణ కుమారికి క్రికెట్ పై చూపించినటువంటి ఆసక్తిని గమనించి జిల్లా స్థాయి రాష్ట్రస్థాయి అదేవిధంగా జాతీయ అంతర్జాతీయ స్థాయిలో కీర్తి గడించడానికి తమ వంతు కృషి చేశారు. దీనికి పాఠశాల యాజమాన్యం అధ్యాపక అధ్యాపకేతర బృందం అందరూ కృషి చేయడం వల్ల క్రికెటర్ కరుణకుమారి అరుదైన ఘనత సాధించడం జరిగింది. కరుణ కుమారి అంధురాలు అయినప్పటికిని అత్యంత మెలకువలతో నైపుణ్యంతో విశేషమైన కృషి వలన సాధించిందని దివిస్ యాజమాన్యం క్రికెటర్ కరుణ కుమారిని అభినందించారు.

## లక్ష్మీపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మెగా టీచర్స్ పేరెంట్స్ మీటింగ్



**తగరపువలస సిటిజెన్ టైమ్స్ డిసెంబర్ 05**

తగరపువలస భీమునిపట్నం మండలం లక్ష్మీపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాతకంగా చేపట్టిన మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగును ప్రధానోపాధ్యాయులు దంతంశెట్టి సత్య రావు అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమంలో 249 మంది విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ప్రగతికి ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారో తల్లిదండ్రులకు వివరించారు. 10వ తరగతి విద్యార్థులకు 100 రోజు యాక్షన్ ప్రణాళికను ఏ విధంగా అమలు చేస్తున్నారో ప్లాన్లు వివరించారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు నన్నయ్య కవిత్రయ .తిక్కన .ఎర్ర ప్రగడ .వివిధ వ్యాసాధారణ లు వేయించి విద్యార్థుల చేత పద్యాలు చెప్పించారు. బాల్యవివాహాలను అడ్డుకట్ట గురించి ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థుల నృత్యాలు సంస్కృతి కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి పాఠశాల చైర్మన్ ఎం శంకర్రావు ఉపాధ్యాయులు రేఖ .అప్పారావు చి ల్ల . వెంకటరెడ్డి .అప్పలరాజు శ్రీనివాసరావు . తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

# పాయకరావుపేటలో పర్యటించిన హోం మంత్రి వంగలపూడి అనిత

### మెగా పేరెంట్-టీచర్స్ మీటింగ్‌లో పాల్గొన్న హోం మంత్రి
### రాష్ట్ర వ్యాప్తంగా మెగా పేరెంట్-టీచర్స్ మీటింగ్స్ పండగ వాతావరణంలో జరిగాయి
### విద్యార్థుల బంగారు భవిష్యత్ కోసం కృషి చేస్తున్న మంత్రి లోకేష్ కు ధన్యవాదాలు
### మార్కులు ముఖ్యం కాదు-విలువలు ముఖ్యం
### చెడు వ్యసనాలు, జల్సాలకు బానిసులై, యువత భవిష్యత్ నాశనం చేసుకోవద్దు
### విద్యార్థులు మంచి చదువుతో మహోన్నత స్థాయికి చేరుకోవాలి
### మెగా పేరెంట్-టీచర్స్ మీటింగ్‌లో హోం మంత్రి అనిత.






**పాయకరావుపేట,సిటిజన్ టైమ్స్, డిసెంబర్ 05**

పాయకరావుపేట పట్టణంలోని సమయమంతుల రెడ్డి జెడ్‌పిహెచ్ స్కూల్‌లో నిర్వహించిన మెగా పేరెంట్-టీచర్స్ మీటింగ్‌లో హోం మంత్రి వంగలపూడి అనిత పాల్గొన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు.విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు, నృత్యాలు ఆకట్టుకున్నాయి. అనంతరం విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి మంత్రి అనిత ఫోటోలు దిగారు. ఈ సందర్భంగా హోం మంత్రి అనిత మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మెగా పేరెంట్-టీచర్స్ మీటింగ్స్ పండగ వాతావరణంలో జరిగాయని తెలిపారు. విద్యార్థుల బంగారు భవిష్యత్‌కు ఈ కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు. మెగా పేరెంట్-టీచర్స్ మీటింగ్స్ కోసం ప్రత్యేకంగా కృషి చేసిన మంత్రి నారా లోకేష్‌కు ధన్యవాదాలు తెలిపారు. తల్లిదండ్రులు చదివిన ప్రభుత్వ పాఠశాలల్లోనే వారి పిల్లలు చదవడం ఎంతో అదృష్టంగా భావించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు మెరుగుపడటంతో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగిందని చెప్పారు. శనివారం 'నో బ్యాగ్ డే'ను టీచర్లు తప్పక అమలు చేయాలని సూచించారు. పిల్లలు శనివారం ఉల్లాసంగా గడపాలని, విద్య కేవలం మార్కుల వరకే పరిమితం కాకుండా విలువలు ముఖ్యమని పేర్కొన్నారు. మంచి వాతావరణంలోనే విద్య ఫలదీకరణం అవుతుందని, ప్రతి వ్యక్తికి చదువు, సంస్కారం అవసరమని అన్నారు. ఆడ%--%మగ పిల్లలను తల్లిదండ్రులు సమానంగా పెంచాలని, మగపిల్లల నడవడికపై ప్రత్యేక శ్రద్ధ అవసరమని సూచించారు. పిల్లలకు చిన్నప్పటి నుంచే చట్టాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. చెడు అలవాట్లు, జల్సాలకు బానిసైతే భవిష్యత్ నాశనం అవుతుందని హెచ్చరించారు. నారా లోకేష్ గురించి మాట్లాడుతూః"ఒక సీఎం మనవడు, ఒక సీఎం కొడుకు అయినప్పటికీ లోకేష్ గారిలో చిన్నపాటి గర్వం కూడా లేదు. ఎంతో కష్టపడి పని చేస్తున్నారు" అని అభినందించారు. చాగంటి గారి ఉపదేశాన్ని చెబుతూ తల్లిదండ్రులకు తెలియకుండా పిల్లలు చేయకూడని పనులపై దృష్టి పెట్టాలని తెలిపారు. అదేవిధంగా నక్కపల్లి ప్రాంతం నుంచి జాతీయ స్థాయిలో హాకీ క్రీడాకారులు రాణిస్తున్నారని ప్రశంసించారు. తాను కూడా ఒక టీచర్ అని, తనకు ఆదర్శం చంద్రబాబు నాయుడు అని తెలిపారు. పాయకరావుపేట మెయిన్ రోడ్‌ను త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు. నియోజకవర్గంలో అనేక కంపెనీలు రానున్నాయని చెప్పారు. పాయకరావుపేట నియోజకవర్గంలో పదో తరగతి చదువుతున్న ఆడ, మగ విద్యార్థులకు సైకిళ్లు ఇవ్వనున్నట్లు ప్రకటించారు. 10వ తరగతి విద్యార్థుల ఫీజును తానే భరిస్తానని హామీ ఇచ్చారు. చివరిగా విద్యార్థులు మంచి చదువుతో మహోన్నత స్థాయికి చేరుకోవాలని మంత్రి అనిత ఆకాంక్షించారు.

## పాఠశాల అభివృద్ధిలో తల్లిదండ్రులదే కీలక పాత్ర



**తగరపువలస సిటిజన్ టైమ్స్ డిసెంబర్ 05:**

తగరపువలస డా.బి.ఆర్. అంబేద్కర్ జి.వి.యం.సి ఉన్నత పాఠశాల చిట్టివలస ప్రధానోపాధ్యాయులు వై.ఎస్.వి.వి. పి.డి జె స్వామి . రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ కి విచ్చేసిన విద్యార్థి తల్లిదండ్రులతో మాట్లాడుతూ విశ్వ సౌభాగ్యానికి విద్యార్థులే పట్టుగొమ్మలని పాఠశాల అభివృద్ధికి మీరు వెన్నెముకని చక్కని పాఠశాల బోధన సిబ్బందితో అభివృద్ధి పథంలో నడుస్తున్నామని క్రమశిక్షణ.ఐక్యత భావం తో పాఠశాలను ముందుకు నడిపించడంలో సహకరిస్తున్న పాఠశాల యాజమాన్య కమిటీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహాలకు పూలదండలు వేశారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన స్టాల్స్ లో పుస్తక ఆవిష్కరణ వస్తు ప్రదర్శన.విజ్ఞాన ప్రదర్శన ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమానికి పాఠశాల కమిటీ చైర్మన్ వరలక్ష్మి. పరిమి భువనేశ్వరి.తమ్మిన సూరిబాబు .దండి వెంకటేష్.కొప్పుల కృష్ణ సుబ్బారావు ఉపాధ్యాయులు రెడ్డిపల్లి అప్పలరాజు, జగదీష్, సత్యలక్ష్మి విద్యార్థిని తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## భీమిలి 2వ వార్డులో కోటి సంతకాలు కార్యక్రమంలో సిరమ్మ

### తన తండ్రి చిన్న శ్రీను గారు ఆదేశాలు మేరకు కోటి సంతకాల సేకరణ ఉద్యమానికి బయలు దేరిన మన సిరమ్మ



**తగరపువలస సిటిజన్ టైమ్స్ డిసెంబర్ 05**

భీమిలి నియోజకవర్గం, తగరపువలస మూడు కోవెల దరి అనీల్ నీరు కొండ పోవు రహదారి వద్ద భీమిలి 2 వ వార్డు అధ్యక్షులు చిల్ల భాస్కర రెడ్డి అధ్వర్యంలో జరుగు కోటి సంతకాలు కార్యక్రమంలో ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్ పర్సన్, వైయస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు మరియు భీమిలి నియోజకవర్గం సమన్వయ కర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) కుమార్తె చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మ తన తండ్రి ఆదేశాలు మేరకు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వ్యతిరేకంగా జరుగుతున్న కోటి సంతకాల ప్రజా ఉద్యమం లో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్య , వైద్యం ప్రజలకనీస హక్కు అని , ఇప్పుడు కూటమి ప్రభుత్వం వీటిని ప్రజలకు దూరం చేస్తోందని అన్నారు. మెడికల్ కాలేజీలకు వ్యతి రేకంగా ఈ కోటి సంతకాలు కార్యక్రమం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ ప్రజాప్రతినిధులు, స్థానిక ముఖ్య నాయకులు, కార్య కర్తలు,చిన్న శ్రీను సోల్జర్స్ ఉపాధ్యక్షుడు తోట వాసు, చిన్న శ్రీను సోల్జర్స్ సభ్యులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కాపుల గళం గర్జిస్తుంది

### వనసమారాధనకు కాపు యువసేన పిలుపు



**విశాఖపట్నం, ఎంవీపీ కాలనీ, సిటిజన్ టైమ్స్,డిసెంబర్ 5**

ఈ నెల 7న జరగనున్న కాపుల వనసమారాధన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కాపు యువసేన పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా విశాఖపట్నం విజెఎఫ్ ప్రెస్‌క్లబ్ లో గురువారం నిర్వహించిన పత్రికా సమావేశంలో సమాజ నాయకులు ఆహ్వానం పలికారు. కాపు యువసేన అధ్యక్షుడు శానాపతి వెంకటేష్ మాట్లాడుతూ, "కాపుల హక్కుల సాధన కోసం యువసేన కట్టుబడి ఉంది. కాపుల రాజ్యాధికారానికి దారితీసే ఉద్యమం వేగం పొందుతోంది. విశాఖ బీచ్ రోడ్డుపై వంగవీటి మోహన్ రంగా విగ్రహం ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని మరోసారి డిమాండ్ చేస్తున్నాం" అని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ప్రజాగాయకుడు మజ్జి దేవిశ్రీ ఆలపించిన ప్రజాగీతం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచి, హాజరైన వారిలో చైతన్యాన్ని రగిలించింది. కార్యక్రమంలో శానపతి భవాని శంకర్, వైద నారాయణరావు, అన్నం తిరుపతిరావు, ఫణింద్ర నాయుడు, గంగాధర్, మదుపాడ రవి, రాజశేఖర్, ఉదయ్, బలరాం తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న కౌన్సిలర్ చింతకాయల రాజేష్

### ప్రమాద బాధితులను చూసి చలించిపోయిన కౌన్సిలర్ సకాలంలో స్పందించి ప్రాణదాతగా నిలిచిన రాజేష్






**నర్సీపట్నం, సిటిజన్ టైమ్స్, డిసెంబర్ 05:**

ఆపదలో ఉన్నవారిని ఆదు కోవడమే నిజమైన ప్రజా నాయకత్వం అనే మాటను కౌన్సిలర్ చింతకాయల రాజేష్ మరోసారి నిజం చేశారు రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ ఇద్దరు బాధితులను తన సొంత మనుషుల్లా ఆదుకుని ఆసు పత్రికి తరలించారు ప్రమాద వివరాలు నాతవరం మండలం ములగపూడి గ్రామానికి చెందిన మార్తి నాగమణి,సాయిబాబు నర్సీపట్నం వైపు ద్విచక్ర వాహనం పై వస్తుండగా శివ పురం వద్ద ప్రమాదం చోటు చేసుకుంది ఎటువంటి పార్కింగ్ లైట్లు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా నిలిపివున్న భారీ ట్రాలీని ఈ ఇద్దరు వెనుక నుంచి ఢీకొట్టారు ఘటనలో బైక్ నడుపుతున్న సాయికి తీవ్ర గాయాలు కావడంతో పరిస్థితి మరింత విషమంగా మారింది రాజేష్ ప్రతిస్పందన అదే సమయంలో ఆ మార్గంలో వెళ్తున్న కౌన్సిలర్ రాజేష్ ప్రమాదాన్ని గమనించారు రక్తపు మడుగులో పడి ఉన్న బాధితులను చూసి ఒక్క క్షణం ఆలస్యం చేయకుండా వెంటనే వాహనాన్ని నిలిపి వేశారు వెంటనే ఒక ఆటోను ఏర్పాటు చేసి క్షతగాత్రులను నర్సీపట్నం ప్రభుత్వ ఆసు పత్రికి తరలించారు ఆసుపత్రి లో చేరిన వెంటనే వైద్యులతో మాట్లాడి అవసరమైన చికిత్స అందేలా పర్యవేక్షించారు స్థానికుల స్పందన ఆపద సమయంలో దేవుడిలా పరుగెత్తుకుని వచ్చి సహాయం చేసిన రాజేష్ మానవతా దృక్పథం పట్ల స్థానికులు,బాధితుల కుటుంబ సభ్యులు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు సమయానికి స్పందించి ప్రాణాలను రక్షించి నందుకు రాజేష్‌ను ప్రశంసల తో ముంచెత్తుతున్నారు.

## స్నేహా మ్యూచువల్ ఎయిడెడ్ కో- ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ ఆర్థిక కుంభకోణం బట్టబయలు

### 55 కోట్ల డిపాజిట్లు.. 56 కోట్ల దుర్వినియోగం
### విశాఖ సిటీ పోలీసుల దర్యాప్తులో సంచలన విషయాలు వెలుగు

**సిటిజన్ టైమ్స్, విశాఖపట్నం,అల్లిపురం , డిసెంబర్ 5 :**

అంబేద్కర్ పేరు, "పే బ్యాక్ టు సొసైటీ" అనే నినాదంతో ప్రజల నమ్మకాన్ని మోసం చేస్తూ, ఆశలపై పిడుగు పడి నాశనం చేసిన భారీ ఆర్థిక కుంభకోణాన్ని విశాఖపట్నం సిటీ పోలీసులు ఛేదించారు. ఎస్సీ/ఎస్టీ మరియు మధ్యతరగతి ప్రజల జీవన పొదుపులను భారీ వడ్డీ ఇస్తామని ప్రలోభపెట్టి సేకరించిన ?55.10 కోట్ల డిపాజిట్లు, అక్రమ లావాదేవీల ద్వారా ?56.10 కోట్ల దోపిడీ గా మారిపోయిన సంచలన విషయం బయటపడింది. జీవితాంతం కష్టపడి కూడబెట్టుకున్న డబ్బును "సంస్థ అభివృద్ధి" పేరుతో సేకరించిన నిందితులు, ఆ నిధులను సహకార ప్రయోజనాల కోసం కాకుండా వ్యక్తిగత అనుభవాల కోసం, బినామీ కంపెనీల ఖాతాల్లోకి మళ్లించినట్లు దర్యాప్తులో తేలింది. ఈ మోసం వెనుక ప్రధాన ముఠా వ్యవస్థాపక అధ్యక్షుడు కటికల శివ భాగ్యరావు, అధ్యక్షురాలు కె. స్వర్ణలత, వారి కుమారులు కె. శ్రీకాంత్, కె. క్రాంతికుమార్, సీఈవో ఏ. పున్నారావు, అలాగే బినామీ నిర్వాహకులు గుమ్మడి మనోరంజన్ మరియు సజ్జా ధనుంజయ శరత్ ఉన్నట్లు పోలీసుల విచారణ నిర్ధారించింది. అనేక ఎఫ్ఐఆర్ లు నమోదు చేసి కీలక నిందితులును అరెస్ట చేసి రిమాండ్కు పంపబడగా, పరారీలో ఉన్న వారిపై లుక్ అవుట్ నోటీసులు జారీకి చర్యలు వేగంగా కొనసాగుతున్నాయి. విచారణలో భాగంగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు, తహసీల్దార్ కార్యాలయాల నుండి సేకరించిన పత్రాల ఆధారంగా, డిపాజిటర్ల సొమ్మును దోచుకుని కొనుగోలు చేసిన కోట్ల రూపాయల బినామీ ఆస్తుల




జాబితా సిద్ధమైంది. వెంకన్నపాలెం, రాయపురాజుపేట, ఎలమంచిలి, దూప్పిటూరు, శీలనగర్, చిన్నవాల్తేర్, మర్రిపాలెం ఇండస్ట్రియల్ ఎస్టేట్ ప్రాంతాల్లో విస్తారమైన భూములు, కమర్షియల్ ప్లాట్లు, లగ్జరీ ఫ్లాట్లు పోలీసుల అదుపు లోకి వచ్చాయి. తదుపరి లావాదేవీలు జరగకుండా హోల్డ్ ఆర్డర్లు జారీ చేసి, ఆస్తుల అటాచ్మెంట్ ప్రక్రియ ప్రారంభించబడింది. "ప్రజల చెమటతో వచ్చిన డబ్బును దోచుకునే మోసగాళ్లను ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టము. అధిక వడ్డీ మాయ మాటలకు మోసపోవద్దు, చట్టబద్ధ సంస్థల్లోనే పెట్టుబడి పెట్టండి" అని విశాఖ సిటీ పోలీసులు ప్రజలకు హెచ్చరిక జారీ చేశారు. స్నేహా మ్యూచువల్ ఎయిడెడ్ కో- ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ పేరిట నడిపిన ఈ కుంభకోణం వేలాది కుటుంబాల ఆశలను చిదిమేసిన ఆర్థిక అగ్నిప్రమాదం గా నిలిచింది. డిపాజిటర్ల కన్నీళ్లకు న్యాయం చేయడానికి, నిందితులను చట్టబద్ధంగా శిక్షించడంలో, దోచుకున్న ప్రతి రూపాయిని తిరిగి తెచ్చే కార్యక్రమంలో పోలీసులు దృఢంగా ముందుకు సాగుతున్నారు.

## మా స్థలం లోకి వస్తే కబడ్దార్.. మత్స్యకారులు ఆందోళన



**విశాఖపట్నం, జగదాంబ, సిటిజన్ టైమ్స్, డిసెంబర్ 05**

విశాఖ ఫిషింగ్ హార్బర్ సమీపంలో నేవి క్వార్టర్స్ ఎదురుగా ఉన్న ఫిష్ లాండింగ్ సెంటర్ తమ స్థలం లో గత పూర్వీకులు నుండి చేపల వేట చేసుకొని వలలు , చేపలు ఆ స్థలం లో అరబెట్టుకునేవారం అని ఇప్పుడు నేవి ఫ్లీట్ రివ్యూ పేరిట తమ స్థలాన్ని అధికారులు తీసుకునేందుకు పన్నగాలు పన్నుతున్నారంటూ.. మత్స పారిశ్రామిక సంక్షేమ సంఘం సభ్యులు ఆందోళన చేపట్టారు.. ఈ సందర్భంగా వన్ టౌన్ ప్రాంతం లో గల జాలరి పేట ప్రాంతం నేవీ క్యాంటీన్ ఎదురుగా ఫిష్ లాండింగ్ ప్రాంతంలో ఆందోళనలు, నిరసనలు వ్యక్తం చేశారు అనంతరం సభ్యులు వలశెట్టి తాతాజీ, చింతపల్లి అయ్యప్ప రాజు మాట్లాడుతూ..గతంలో కంటెయినర్ టెర్మినల్ నిర్మాణం కోసం మత్స్యకారులకు చెందిన భూములు తీసుకున్నారని, ఇప్పటివరకు న్యాయం చేయలేదన్నారు. 2002లో మల్టీపర్పస్ జెట్టీ నిర్మిస్తామని విశాఖపట్నం పోర్టు తమ భూములు తీసుకుందన్నారు. కుటుంబానికి 60 గజాల ఇంటి స్థలం, లక్ష రూపాయల ఆర్థిక సాయం, ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చారని, ఇప్పటివరకు అమలు చేయలేదని గుర్తు చేశారు. ఇప్పుడు మరల తమ పొట్ట కొట్టేందుకు అధికారులు మరల పన్నగాలు పన్నుతున్నారని నేవి ఫ్లీట్ రివ్యూ, ఐ ఎఫ్ ఆర్ విన్యాసాలు జరగనున్న నేపథ్యంలో తమ స్థలాన్ని వారి అధీనం లోకి తీసుకొనే ప్రయత్నం చేస్తున్నారు అని ఇప్పటేకె తమ భూములు అభివృద్ధి పేరుతో గతంలో లాక్కున్నారని ఇప్పుడు మరల ఈవెంట్స్ పేరుతో ఇలా చేస్తున్నారు తమ ప్రాణాలను అయిన అర్పిస్తాం గాని తమ స్థలాన్ని ఇచ్చే ప్రసక్తి లేదని వాపోయారు కార్యక్రమంలో , గుండ్ల గణేష్, వాడమోదుల పెంటయ్యా మాస్టర్, వాడమోదుల గుర్రన్న తదితరులు పాల్గొన్నారు.

## సున్నంవారి గూడెం ఆశ్రమం పాఠశాలలో ఘనంగా మెగా పేరెంట్స్, టీచర్స్ (పి టి ఎమ్) మీటింగ్



**విఆర్ పురం సిటిజన్ టైమ్స్ డిసెంబర్ 5**

అల్లూరి సీతారామరాజు జిల్లా, విఆర్ పురం మండలంలోని, సున్నం వారి గూడెం గ్రామంలో సున్నం వారి గూడెం బాలుర ఆశ్రమ పాఠశాలలో మెగా పేరెంట్స్ మీటింగ్ ఘనంగా నిర్వహించారని ప్రధానోపాధ్యాయులు బొర్రా రమేష్ తెలిపారు. మొదటగా విద్యార్థుల తల్లిదండ్రులను, పాఠశాల యజమాని కమిటీ సభ్యులను పుష్పగుచ్ఛాలతో, ఘనస్వాగతంతో పాఠశాల నందు ఆహ్వానించారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులకు, తమ పిల్లల ప్రోగ్రెస్ రిపోర్టును చూపించి విద్యార్థుల పురోగతిని తెలిపారు. సమావేశంలో ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులకు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, వాటి వల్ల వచ్చే దుష్పరిమాణలను వివరించారు. తల్లిదండ్రులకు పిల్లల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు. ఈ సమావేశంలో సీనియర్ ఉపాధ్యాయులు జల్లి బాబురావు, టి వెంకటయ్య పిల్లలకు తగు సూచనలు ఇచ్చారు. తదుపరి పిల్లలతో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. సుమారుగా 300 మంది తల్లిదండ్రులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలో చక్కటి భోజనాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, భోదనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కిషోర్ కృషితో పట్టాభిరామాలయం అభివృద్ధి

### ఏఎంసీ చైర్మన్ కోసూరు చంద్రమౌళి



**పీలేరు ఇంచార్జ్ (వాల్మీకిపురం )డిసెంబర్ 5 సిటిజన్ టైమ్స్**

వాల్మీపురంలో వెలసిన పురాతన శ్రీ పట్టాభిరామ స్వామి ఆలయం అభివృద్ధికి పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి రూ.5.73 కోట్లు టిటిడి నిధులు మంజూరు చేసినట్లు మార్కెట్ కమిటీ చైర్మన్ కోసూరు చంద్రమౌళి తెలిపారు. శుక్రవారం స్థానిక ఆలయ సమీపంలో స్వామివారి రథం షెడ్ కు రూ.3 లక్షలతో కాంట్రాక్టర్ రేకులు అమర్చే పనులను టిడిపి నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి, టిటిడి చైర్మన్ బి ఆర్ నాయుడు, జే ఈ ఓ వీరబ్రహ్మం సహకారంతో ఆలయంలో వివిధ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు కావడం, కొన్ని పనులు టెండర్లు పిలిచినట్లు చెప్పారు. రథం చుట్టూ ఉన్న రేకులు పాడవడంతో వర్షం, ఎండకు దెబ్బతింటుందని టిటిడి దృష్టికి తీసుకెళ్లడంతో నిధులు మంజూరు చేయడం, పనులు ప్రారంభం కావడం హర్షనీయమన్నారు. ఇప్పటికే వాల్మీకిపురంలో టిటిడి స్వాగత ఆర్చికి రూ.30 లక్షలు, కోనేటి వీధిలో అసంపూర్తిగా ఉన్న కోనేరు పనులు పూర్తి చేయడానికి రూ.1.12 కోట్లు, తోట వీధిలోని ఆరుబయట పట్టాభిరాముడి కల్యాణానికి సంబంధించిన పనులకు రూ.73 లక్షలతో టిటిడి టెండర్లు పిలవడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజేంద్ర చారి, పీవీ నారాయణ, కోసూరి రమేష్, గాంధీపేట రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు చేసిన భూ కబ్జాలు గతంలో సర్పంచ్ గా గెలిచి ప్రభుత్వ పెద్దల పేరు చెబుతూ భూములను దక్కించుకునేందుకు ప్రయత్నం

**సిటిజన్ టైమ్స్ డిసెంబర్ 05 జగదేవపూర్**

జగదేవపూర్ మండలం దౌలాపూర్ కు చెందిన తిరుమలనాథుని ఆలయ భూములను దక్కించుకునేందుకు శతవిధాల ప్రయత్నం చేశాడు.గతంలో దౌలాపూర్ లోని సర్వే నెంబర్ 264,266, 268,267, ఈ భూముల ధరలు రెక్కలు రావడంతో కేసీఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు నానా ప్రయత్నాలు చేశాడు. కబ్జా చేసిన భూములను ప్లాట్లుగా చేసి అమ్మాలని చూసాడు. అనుకున్నదే తడవుగా మరి కొందరి సహాయంతో అనుభవిస్తున్న కొందరి నుంచి తమవారి పేర్ల పైకి మార్పించుకునేందుకు రంగం సిద్ధం చేశారు. దేవాదాయ భూముల్లోని కొంత భూమిని దక్కించుకొని రిజిస్ట్రేషన్ చేయించుకునేందుకు ప్రయత్నించాడు.కానీ సరైనా పత్రాలు లేని కారణంగా రిజిస్ట్రేషన్ కార్యాలయంలో డాక్యుమెంట్ ను పెండింగ్ లో పెట్టారు. దీంతో ఆ డాక్యుమెంట్ ను విడుదల చేయించుకునేందుకు ఆ నాయకుడు శతవిధాల ప్రయత్నం చేసినట్టు తెలిసింది. ప్రజలను కాపాడవలసిన నాయకులే ఇలా దేవాలయ భూములను భక్షించేందుకు యత్నించడం పై ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. గతంలో సర్పంచ్ గా ఉన్నప్పుడు చెక్ పవర్ రద్దయింది. ప్రస్తుతం జరుగుతున్న స్థానిక ఎన్నికల్లో పోటీ చేస్తున్న కొంపల్లి కరుణాకర్ పై ఎన్నికల కమిషనర్ చర్యలు తీసుకోవాలి.






# ఐదవ వార్డులో మెగా పేరెంట్ -టీచర్స్ మీటింగ్ ఘనంగా నిర్వహణ

### విద్యార్థులు క్రమశిక్షణ, దేశభక్తి -సమాజ సేవ భావాలను అలవర్చుకొని వాటి విలువలను పెంచాలి - కార్పొరేటర్ మొల్లి హేమలత


**మధురవాడ, సిటిజన్ టైమ్స్,డిసెంబర్ 5**

కూటమి ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధిని లక్ష్యంగా చేసుకొని శనివారం నిర్వహించిన మెగా పేరెంట్ -టీచర్స్ మీటింగ్ 5 వ వార్డు పరిధి రాజీవ్ గృహకల్ప, బోట్టవానిపాలెం,నగరం పాలెం, బోరవానిపాలెం తదితర మండల ప్రాథమిక పాఠశాలలలో ఎంతో ప్రతిష్టాత్మకంగా, సందడి వాతావరణంలో జరిగింది. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు భారీ సంఖ్యలో పాల్గొనడంతో కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కార్పొరేటర్ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు మొల్లి హేమలత మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా పాఠశాల ఉపాధ్యాయులను తల్లిదండ్రులను కలుపుతూ ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని, ఇది చరిత్రలో ఏప్పుడు కనీ విని ఎరుగని గొప్ప ఆలోచన అని, కావున ప్రతి ఒక్క తల్లిదండ్రులు గమనించాల్సిన విషయం అని, అలాగే"ప్రతి విద్యార్థి పుస్తకాల జ్ఞానంతో పాటు దేశభక్తిని, సమాజం పట్ల గౌరవాన్ని, క్రమశిక్షణ మరియు నైతిక విలువలను అలవర్చుకోవాలనీ, ఈ విలువలు వారిని మెరుగైన పౌరులుగా తీర్చిదిద్దుతాయని పేర్కొన్నారు.అదేవిధంగా, విద్యార్థుల శిక్షణ, వారిలోని ప్రతిభాభివృద్ధి, పాఠశాలల్లో వసతుల మెరుగుదలపై




తల్లిదండ్రులు సూచించిన అంశాలను ఉపాధ్యాయులు, అధికారులు పూర్తిగా పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థుల అకడమిక్ ప్రగతి, హాజరు, ప్రవర్తన, మరియు వివిధ కార్యక్రమాలలో వారి పాల్గొనడంపై ఉపాధ్యాయులు నివేదికలు సమర్పించారు.

"విద్యార్థుల భవిష్యత్తు రూపుదిద్దే ప్రక్రియలో తల్లిదండ్రులు–ఉపాధ్యాయులు రెండు చక్రాల వంటివారనీ, వార్డు అభివృద్ధి మాత్రమే కాకుండా, విద్యా రంగం పురోగతిపై కూడా నేను ప్రత్యేక దృష్టి పెట్టుతున్నాననీ, అవసరమైన చోట మౌలిక సదుపాయాల బలోపేతానికి పూర్తి సహకారం అందిస్తాననీ అన్నారు.కార్యక్రమంలో విద్యార్థుల కళాత్మక ప్రదర్శనలు, ఆకర్షణీయమైన ప్రాజెక్ట్ ప్రదర్శనలు కూడా




ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సమావేశంలో పాల్గొన్న తల్లిదండ్రులు పాఠశాల నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ, విద్యార్థుల వెలుగొందే భవిష్యత్తుకు ఇటువంటి సమావేశాలు మరింత ఉపయోగకరమని అభిప్రాయపడ్డారు.కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షులు నాగోతి సత్యనారాయణ, నగరాల అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ నాగోతి అనిత, బోయి రమాదేవి, ఓలేటి శ్రావణ్ , మాచర్ల నాగేశ్వరరావు, ఆదినారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, సచిపాలయ్య కార్యదర్శిలు, స్థానిక నాయకులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి ఇసుక కమిటీ సమావేశం

### ఈనెల 15 నుండి ఇసుక తవ్వకాలు పునః ప్రారంభించాలి

### జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్



**అమలాపురం సిటిజన్ టైమ్స్ డిసెంబరు 5**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఉచిత ఇసుక పాలసీకి ఆనుగుణంగా ఇసుక త్రవ్వకాలు,రవాణా, పంపిణీ ప్రక్రియలను పారదర్శకంగా,సమర్థవంతంగా చేపట్టి ప్రజలకు ఇబ్బందులు లేకుండా సజావుగా ఇసుక సరఫరా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ కమిటీ సభ్యులకు సూచించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం కమిటీ సభ్యులతో జిల్లా కలెక్టర్, చైర్మన్ ఆర్ మహేష్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. దీనిలో ప్రధానంగా ప్రస్తుత ఇసుక నిల్వలు, ఇప్పటి వరకు నిర్వహించిన లావాదేవీలు,ఆన్లైన్ బుకింగ్ వ్యవస్థ, రవాణా నియం త్రణ, అక్రమ తవ్వకాలపై చర్యలు వంటి అంశాలపై కమిటీ సభ్యులతో సమీక్ష నిర్వహించారు. మ్యాప్ లో ఆధారంగా ఇసుక నిల్వలా ప్రాంతాలను గుర్తించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ రంగాన్ని అవసరాలను దృష్టిలో ఉంచుకొని పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత నిస్తూ, ప్రభుత్వ మార్గదర్శ కాలు,చట్టాల ప్రకారం సక్రమంగా చర్యలు తీసుకోవడమే కమిటీ ప్రధాన ధ్యేయమన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లాలో ఇసుక నిర్వహణ వ్యవస్థను మరింత బలోపేతం చేయా లని జిల్లా కలెక్టర్ సూచించారు.



ప్రస్తుతం స్టాక్ యార్డ్ లలో ఉన్న ఇసుక నిల్వలను సమీక్షించి అనుమతులతో కొనసాగుతున్న 9 ఇసుక రీచులను ఈనెల 15 వ తేదీ నుండి తిరిగి ఇసుక తవ్వకాలు పున: ప్రారంభించాలని ఆయన భూగర్భ గనుల శాఖ అధికారులు ఆదేశించారు. భవన నిర్మాణ రంగాలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఇసుకను సజావుగా సరఫరా చేయాలని ఆదేశించారు. గోదావరి నది ప్రాంతాలలో డ్రోన్ సర్వే ఆధారంగా ఇసుక నిల్వలను గుర్తించి పరిశీలన బృందాలు ఎంత స్థాయిలో ఇసుక నిలవలు ఉన్నాయో పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ నిశాంతి, గనులు భూగర్భ శాఖ ఏడి ఎల్ వంశీధర్ రెడ్డి, రహదారులు భవనాల శాఖ పర్యవేక్షకు ఇంజనీర్ బి రాము, భూగర్భ జల శాఖ ఏడి ప్రత్యూష, ఆర్డీవో డి శ్రీనివాసరావు, డిపిఓ శాంత లక్ష్మి ,ఆర్డబ్ల్యూఎస్ పర్యవేక్షక ఇంజనీర్ ఏవీఎస్ రాజన్, జి ఎస్ డబ్ల్యూ ఎస్ కోఆర్డినేటర్ సువిజయ్ తదితరులు పాల్గొన్నారు.

# మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశం



**అయినవిల్లి సిటిజన్ టైమ్స్ డిసెంబర్ 5**

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం నియోజవర్గం అయినవిల్లి మండలం లో ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన మెగా పేరెంట్స్ టీచర్స్ ఆత్మీయ3.0 కార్యక్రమాన్ని అయినవిల్లి ఎంపీడీవో జీ.వీ సరోవర్ మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారిగా అన్ని శాఖలతో సమన్వయం చేసుకొని మండలంలో ప్రతి పాఠశాలలో పండగ వాతావరణంలా కార్యక్రమాన్ని జజరిపించారు. విద్యాశాఖ వారి సూచనల ప్రకారం మానిటరింగ్ చేస్తూ కార్యక్రమాన్ని విద్యార్థులు ఉపాధ్యాయులు ,తల్లిదండ్రులు ఉల్లాసపూరితమైన వాతావరణంలో ప్రభుత్వ పాఠశాల ఆవశ్యకతను తెలియజేస్తూ వీరవల్లిపాలెంలో స్కూల్ కమిటీ అధ్యక్షులు అడపా ఆదినారాయణ సమక్షంలో శ్రీ ముద్రగెడ నాగయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అడబాల సత్యనారాయణ మూర్తి పర్యవేక్షణలో ఎంపీడీవో జీ.వీ సరోవర్ మెగా పేరెంట్స్ ,టీచర్స్ ఆత్మీయ3.0 కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థినీ విద్యార్థులతో వివిధ ప్రయోగాత్మక ప్రదర్శనను తిలకించి అనంతరం వీరందరి నీ సమావేశపరిచి విద్యా విధానంపై ప్రభుత్వం చేయు సంక్షేమ విధానాన్ని తెలియచెప్పి, ప్రతి ఒక్కరు కూడా ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చదివించాలని ,దేశ భవిష్యత్తును నిర్ణయించేది విద్యార్థినీ విద్యార్థులులే అని ,దేశ పౌరులుగా దేశభక్తిని పెంపొందించుకొని, తల్లిదండ్రులను, గురువులను ,పెద్దలను, సమాజాన్ని గౌరవించి ఉన్నత స్థితికి వెళ్లి మంచి పేరు తీసుకురావాలని ఎంపీడీవో జీ.వి సరోవరం తెలిపారు. మండలంలో ప్రతి జడ్పీ హైస్కూల్ ,ఎలిమెంటరీ స్కూల్ నందు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పర్యవేక్షణ అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రధానోపాధ్యాయులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, గ్రామ పెద్దలు, స్కూల్ కమిటీ చైర్మన్,సభ్యులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, జిల్లా మండల గ్రామస్థాయి ఎన్డీఏ అధ్యక్షులు,కార్యదర్శులు,గ్రామపంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడి టీచర్స్, విద్యార్థినీ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, పాఠశాలలసిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్ల పై ఆవులకు రేడియం స్టిక్కర్స్ -గోసంరక్షకులు..



**సఖినేటిపల్లి సిటిజన్ టైమ్స్, డిసెంబర్ 5**

పశు యజమానుల నిర్లక్ష్యంవల్లనో ఇతర కారణాల వల్లనో ఆవులు రోడ్లపై విచ్చలవిడిగా తిరుగుతూ ఉండటం మనం గమనిస్తున్నాం. ఈ ఆవులు శీతాకాలంలో వేడి కోసం రోడ్లపై పడుకోవటం వలన కార్లు, మోటార్ సైకిళ్ళు వేగంగా వెళ్ళటం తో ఎక్కువ శాతం ఆవులు, మనుషులు గాయపడటం, ప్రాణాలు కోల్పోయిన ఘటనలు గమనించిన మానవతా మూర్తులు సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో రోడ్లపై తిరుగుతూ ఉన్న ఆవులకు రేడియం స్టిక్కర్ దండలను మెడలో అలంకరించాలనీ, తద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చు అనే నిర్ణయం తో ఈరోజు అంతర్వేది దేవస్థానం నుంచి కాలువమొగ వరకు రోడ్లపై విశ్రాంతి పొందుతున్న వాటికి అలంకరించినారు. ఈ కార్యక్రమంలో బోనం రాజు, స్నేహితులు, తదితరులు పాల్గొన్నారు.



## పెద్దనాపల్లిలో పేరెంట్స్ మెగా మీట్ ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే సత్య ప్రభ





**ఏలేశ్వరం. సిటిజన్ టైమ్స్ డిసెంబర్.5**

ఏలేశ్వరం మండలం పెద్దనాపల్లి ప్రభుత్వ హైస్కూల్లో నిర్వహించిన పేరెంట్స్ మెగా మీట్ కార్యక్రమానికి గౌరవ శాసన సభ్యురాలు వరుపుల సత్య ప్రభ రాజా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ రాజా మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం మంత్రివర్యులు నారా లోకేష్ నాయకత్వంలో రాష్ట్రంలో విద్యారంగంలో వినూత్నమైన సంస్కరణలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. తల్లికి వందనం పథకం ద్వారా విద్యార్థికి ప్రభుత్వం 15,000 రూపాయలు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా విద్యార్థుల కోసం మధ్యాహ్న భోజనం, బ్యాగులు, పుస్తకాలు, యూనిఫామ్‌లు, వసతి సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. పేరెంట్స్ మెగా మీటింగ్‌ల ద్వారా ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల తల్లిదండ్రుల మధ్య సత్సంబంధాలు ఏర్పడి, పిల్లల విద్య ప్రగతిపై మరింత స్పష్టత లభిస్తుందన్నారు. విద్యార్థులకు అందుతున్న సదుపాయాలు, ఉపాధ్యాయుల బోధనా విధానాలు, పిల్లల విద్యార్జన స్థాయి గురించి తల్లిదండ్రులు ఇలాంటి సమావేశాల ద్వారా తెలుసుకోవచ్చని వివరించారు. అదేవిధంగా, కూటమి ప్రభుత్వం ప్రోగ్రెస్ కార్డులు మరియు అసెస్మెంట్ బుక్‌లెట్‌లు అందజేయడం ద్వారా విద్యార్థుల పురోగతిని తల్లిదండ్రులు సులభంగా తెలుసుకునేలా చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం పిల్లలతో కలిసి సహపంక్తి భోజనం చేసిన ఎమ్మెల్యే వారితో కొద్దిసేపు ఉల్లాసంగా గడిపారు. కార్యక్రమంలో కూటమి శ్రేణులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కొత్తపేటలో ప్రజాదర్బార్ నిర్వహించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు


### వెల్లువెత్తిన ప్రజానీకం



**కొత్తపేట సిటిజన్ టైమ్స్ డిసెంబర్ 5**

మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే బండారు సత్యానందరావు నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. అధిక సంఖ్యలో ప్రజలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.వినతులు సమర్పించారు.ప్రజలు తెలియజేసిన సమస్యలను ఓపికగా విన్నారు. సంబంధిత శాఖల అధికారులకు సదరు సమస్యల పరిష్కారానికి సూచనలు చేశారు. పలు సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. సమస్యల పరిష్కారానికి రావులపాలెం క్యాంపు కార్యాలయం తో పాటు, ప్రతి మండల కేంద్రంలో ప్రజా దర్బార్ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ అవకాశాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. అధికారులు సైతం ప్రజలకు జవాబుదారిగా ఉండాలన్నారు. కార్యక్రమంలో భాగంగా మొత్తం 238 వినతులు అందాయి.ఈ కార్యక్రమంలో అధికారులు మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కిమ్స్ వైద్యులచే స్క్రబ్ టైపస్ వ్యాధిపై అవగాహన







**అమలాపురం సిటిజన్ టైమ్స్ డిసెంబర్ 5**

“ఢిల్లీ పబ్లిక్ స్కూల్” లో కిమ్స్ వైద్యులచే “స్క్రబ్ టైఫస్” వ్యాధి లక్షణాలు నివారణోపాయాలపై అవగాహనా కార్యక్రమం జరిగింది. గత కొద్ది రోజులుగా కాకినాడ పరిసర ప్రాంతాలలో అతి ఎక్కువ సంఖ్యలో నమోదు అవుతున్న “స్క్రబ్ టైఫస్” అనే వ్యాధి కారణాలు,లక్షణాలు, నివారణోపాయాలు గురించి ప్రజలలో అవాహానా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, వాటిలో భాగంగా 5 వ తేదీ శుక్ర వారం అమలాపురం ఢిల్లీ పబ్లిక్ స్కూల్ లో విద్యార్థులకు ఈ స్క్రబ్ టైఫస్ అనే వ్యాధి లక్షణాలు నివారణోపాయాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించామని, కిమ్స్ డీన్ డా.ఆనంద్ ఆచార్య తెలిపారు. “చిగ్గర్ మైట్” అనే పురుగు కాటు వల్ల తీవ్రమైన జ్వరం, తలనొప్పి, శరీరం నొప్పులు, కండరాల నొప్పి,దగ్గు, ఛాతిలో బిగుతుగా ఉండడం,వికారం, వాంతులు, బలహీనత, అలసట,చర్మంపై దద్దుర్లు మొదలగు లక్షణాలు సంభవిస్తాయని,ఈ వ్యాధిని “స్క్రబ్ టైఫస్” అని పిలుస్తారని,ఈ లక్షణాలు కనబడితే వెంటనే వైద్యుని సంప్రదించి తగిన చికిత్స తీసుకోవాలని అశ్రద్ధ చేస్తే వ్యాధి లక్షణాలు తీవ్రమై శ్వాసలో ఇబ్బంది,గందరగోళం, మూర్ఛ,తక్కువ బీపీ,మూత్రం తగ్గిపోవడం, తీవ్రమైన కడుపు నొప్పి వంటి లక్షణాలు కలిగే ప్రమాదం ఉందని కిమ్స్ జనరల్ మెడిసిన్ విభాగాధిపతి డా.ప్రవీణ్ మస్కె తెలిపారు. స్క్రబ్ టైఫస్ నివారణకు క్రిముల కాటుని నివారించాలని, ముఖ్యంగా రైతులు, రైతు కూలీలు, కార్మికులు పని ప్రదేశాలలో పూర్తి రక్షణ ఉండేలా చూసుకోవాలని, పిల్లలు మైదానాలలో ఆటలు ఆడే సమయంలో పూర్తిగా కప్పి ఉంచే దుస్తులు వాడాలని, నేలపై కూర్చోడం లేదా పడుకోవడం చేయరాదని,చీకటి లో బయట తిరగడం మానేయాలని, పురుగులు ఇంటి పరిసరాలలోకి రాకుండా క్రిమి సంహారక మందులు వాడాలని,ఇంటి లోపల తేమ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని,కిమ్స్ కమ్యూనిటీ మెడిసిన్ విభాగాధిపతి డా.రేణు సులాఖే తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో షుమారు 500 వందల మంది విద్యార్థుల ద్వారా 500 కుటుంబాలకు ఈ వ్యాధి గురించి అవగాహన కలుగజేశామని డా.ప్రీతమ్ తెలిపారు.ప్రజల్లో వ్యాధి నిరోధకతపై అవగాహన పెంచే ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించిన కిమ్స్ వైద్య బృందాన్ని కిమ్స్ చైర్మన్ కె.వి.వి సత్యనారాయణ రాజు,కిమ్స్ ఎం.డి.రవి కిరణ్ వర్మ అభినందించారు.

## జర్నలిస్ట్ రెడ్డి బాబును పరామర్శించిన మాజీ ఎంపీ అనురాధ



**అమలాపురం. సిటిజన్ టైమ్స్ డిసెంబర్ 5**

గుండె సంబంధిత సమస్యతో బాధపడుతూ అమలాపురం లోని కిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న ఉప్పలగుప్తం మండలం సీనియర్ జర్నలిస్టు ఏ బి జె రెడ్డి బాబుని అమలాపురం మాజీ ఎంపీ చింతా అనురాధ ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యుల్ని అడిగి తెలుసుకున్నారు. సమాజానికి ఇటువంటి నిజాయితీగల జర్నలిస్టులు ఉండాలని ఆయన తొందరగ కోలుకోవాలని అన్నారు. ఆయన వెంట కామనగరువు సర్పంచ్ నక్క చంద్రశేఖర్ మోటూరు సత్యం కాపు అంబికా శ్రీను,బీఎస్పీ నాయకులు కాంగ్రెస్ నాయకులు పలువురు జర్నలిస్టులు పరామర్శించారు.

## సంక్రాంతి సంబరాలు పనులు పరిశీలించిన ఎమ్మెల్యే ఆనందరావు



**అమలాపురం సిటిజన్ టైమ్స్ డిసెంబర్ 5**

జనవరి సంక్రాంతి పండుగలో రెట్టింపు సందడి వచ్చేలా ఎస్. యానాం బీచ్ లో నిర్వహించే సంక్రాంతి సంబరాల పనుల ఏర్పాట్లను ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు పరిశీలించారు. బీచ్ లో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను పరిశీలించి తగు సూచనలు చేశారు.ఎమ్మెల్యే వెంట రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, అముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, యువనాయకులు అయితాబత్తుల కరణ్, లంకే భీమరాజు, అయితాబత్తుల రాజశేఖర్ తదితరులు ఉన్నారు.

## ఆరుగుళ్ల అప్పన్న బాబు ను పలకరించిన మురళి రాజు

### నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తున్న ఎం.ఎం.ఆర్ చారిటబుల్ అధినేత





**ప్రత్తిపాడు, సిటిజన్ టైమ్స్.డి. నవంబర్.5:**

ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామం లో వై ఎస్ ఆర్సిపి అధినేత జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కార్యకర్తల తో కలిసి ప్రతి కుటుంబాన్ని పలకరిస్తూ వారి సమస్యలు అడిగి తెలుసుకుంటూ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి, అంకితభావం తో ప్రాంతంతో పని లేకుండా ప్రతి ఒక్కరిని పలకరిస్తూ ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి తన వంతు సహాయం చేస్తూ అందరి ఆదరాభిమానాలు పొందుతున్న వైఎస్ఆర్సిపి నాయకులు నరసాపురం పార్లమెంటరీ పరిశీలకులు - ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత ముదునూరి మురళి కృష్ణం రాజు గ్రామం లో ఆరుగుళ్ళ అప్పన్న బాబు కొంతకాలంగా క్యాన్సర్ వ్యాధి తో బాధపడుతున్నారని తెలియడంతో అప్పన్న బాబును పరామర్శించి ఆరోగ్యం అడిగి తెలుసుకుని వారి కుటుంబానికి ఆర్థిక సహాయం 5000/- రూపాయలు అందజేసి ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈకార్యక్రమంలో ఎంపీటీసీ నానిపల్లి చంటి,బొల్లు నాగేశ్వరరావు,పోకనాటి వెంకటేశ్వరరావు,కాపారపు బుజ్జి,జడ్డ శ్రీను,వంద్రపు నాగరాజు,కాపారపు చిన్నబాబు,కాపారపు రాజు,దూలపల్లి బాజ్జి, కుటుంబ సభ్యులు,వైఎస్ఆర్సిపి నాయకులు,ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి ఎనలేనిది..

### మండల వ్యాప్తంగా ఘనంగా పేరెంట్స్ టీచర్స్ మెగా మీట్..





**శంఖవరం, సిటిజన్ టైమ్స్, డిసెంబర్ 5**

విద్యాభివృద్ధికి అనేక రకాల మార్పులు తీసుకొచ్చి విద్యారంగానికి పెద్ద పీట వేయడంలో కూటమి ప్రభుత్వం కృషి ఎనలేనిది అని శంఖవరం మండల కూటమి నాయకులు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాల నందు ప్రత్తిపాడు శాసన సభ్యురాలు వరుపుల సత్యప్రభ రాజా ఆదేశాల మేరకు పేరెంట్స్ టీచర్స్ మెగా మీట్ కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా కత్తిపూడి గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వెన్నా శివ, నెల్లిపూడి గ్రామంలో గల పాఠశాల నందు ప్రత్తిపాడు మార్కెటింగ్ యాడ్ కమిటీ చైర్మన్ బద్ది మణి రామారావు, మండపం గ్రామంలో టిడిపి నాయకులు పోలం చిన్న పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న విద్య బోధన పైన వసతులు పైన ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులతో మమేకమై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యా రంగంలో నారా లోకేష్ నాయకత్వంలో జరుగుతున్న సంస్కరణలు, తల్లికి వందనం పథకం ద్వారా రూ.15,000 అందజేత, విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, బ్యాగులు, పుస్తకాలు, యూనిఫామ్లు వంటి సదుపాయాలను వివరించారు. పేరెంట్స్ మీట్ల ద్వారా తల్లిదండ్రులు,ఉపాధ్యాయుల మధ్య సమన్వయం పెరిగి, విద్యార్థుల ప్రగతిపై స్పష్టత లభిస్తుందని తెలిపారు.. కార్యక్రమంలో ఆత్మ కమిటీ సభ్యులు కరణం సుబ్రమణ్యం, జనసేన మండల అధ్యక్షులు గాబు సుభాష్, కత్తిపూడి సొసైటీ చైర్మన్ గాబు కృష్ణ, మాజీ ఎంపీటీసీ కంచిపోయిన శ్రీను, బొమ్మిడి సత్తిబాబు, కొయ్య రమణ, బద్ధి వెంకటేష్,కూటమి శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా విద్యార్థుల తల్లిదండ్రుల సదస్సు



**కామవరపు కోట (సిటిజన్ టైమ్స్) డిసెంబర్ 5**

చింతలపూడి నియోజకవర్గం, కామవరపుకోట మండలం, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా విద్యార్థుల యొక్క తల్లిదండ్రుల సదస్సు జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి ఆదేశాల మేరకు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టి. లలిత కుమారి మరియు యం. సరోజ అదేవిధంగా గ్రామ పెద్దలు, టీవీఎస్ రాజు, కె. గంగరాజు , రమాదేవి, ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. విద్యార్థులకు సంబంధించి విద్యాబోధన,క్రమశిక్షణ , మంచి అలవాట్ల గురించి తెలిపారు. అక్కడకు వచ్చిన వాళ్ళందరూ ప్రధానోపాధ్యాయురాలకు అభినందనలు తెలియజేశారు.


## మెగా పేరెంట్స్ టీచర్ సమావేశం



**అల్లవరం సిటిజన్ టైమ్స్ డిసెంబర్ 5**

శుక్రవారం, మెగా పేరెంట్ టీచర్ సమావేశం జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల, అల్లవరం నందు పండుగ వాతావరణంలో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్ , ఎంపీపీ యిళ్ళ శేషగిరిరావు, జడ్పిటిసి సభ్యులు కొనుకు గౌతమీ మహేష్ , అల్లవరం గ్రామ సర్పంచ్ బొమ్మి బాలవేణి,పిఎసిఎస్ అధ్యక్షుడు కంకిపాటి గోపాల కృష్ణ,నీటి సంఘం అధ్యక్షుడు బొక్కా ప్రసాద్, ఎస్ఎంసి ఛైర్మన్ మందా రాంబాబు, అభివృద్ధి కమిటీ ఛైర్మన్ బసవా వరహాలు, అభివృద్ధి కమిటీ సభ్యులు బండిగుప్తాపు పాండురంగ,నడింపల్లి సూర్య నారాయణ రాజు, అడపా కృష్ణ ప్రసాద్,మాజీ ఎస్ఎంసి ఛైర్మన్ గెద్దాడ శ్రీనివాస్,ప్రధానోపాధ్యాయులు అభివృద్ధి కమిటీ సభ్యులు, ఎస్ఎంసి కమిటీ సభ్యులు , తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంనకు స్థానిక ఆర్ అండ్ బి అధికారులు పరిశీలకులు గా వ్యవహరించారు.

## సీఎం చంద్రబాబును కలిసిన కొత్తపేట ఎమ్మెల్యే



**కొత్తపేట సిటిజన్ టైమ్స్ డిసెంబర్ 5**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వెలగపూడి ముఖ్యమంత్రి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. కొత్తపేట ప్రభుత్వాసుపత్రిలో ఖాళీగా ఉన్న వైద్యుల పోస్టులను భర్తీ చేయాలని కోరారు.ఆత్రేయపురం మండలం ఉచ్చిలి, వసంతవాడ పంపింగ్ స్కీములు పునరుద్ధరణ, మరమ్మత్తులకు నిధులు కేటాయించాలని కోరారు. నియోజకవర్గంలో పేదల వైద్య ఖర్చులు కోసం సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు నిమిత్తం దరఖాస్తులను అందజేశారు. ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే బండారు తెలిపారు.

## మాజీ మంత్రి కన్నబాబుని కలిసిన ఒంటెద్దు వెంకన్న నాయుడు

**కాకినాడ సిటిజన్ టైమ్స్ డిసెంబర్ 5**

ఇటీవల వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన సందర్భంగా కాకినాడలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉత్తరాంధ్ర జిల్లాల రిజనల్ కో ఆర్డినేటర్, మాజీ మంత్రి కూరసాల కన్నబాబు ని కలిసి వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి వంటెద్దు వెంకన్న నాయుడు కృతజ్ఞతలు తెలియజేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు.



# “కేడర్ విత్ లీడర్” కార్యక్రమం...

### రాజోలు టిడిపి ఇంచార్జ్ అమూల్య







**రాజోలు సిటిజన్ టైమ్స్, డిసెంబర్ 05**

కేడర్ విత్ లీడర్ తాటిపాక గ్రామంలో జి ఎస్ గార్డెన్స్ నందు వారి కార్యాలయం వద్ద నిర్వహించిన నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ గొల్లపల్లి అమూల్య నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన అనేక మంది ప్రజలు పార్టీ శ్రేణుల నుండి అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా అమూల్య మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి రాష్ట్ర మంత్రి నారా లోకేష్ నన్ను రాజోలు నియోజకవర్గం ఇన్చార్జ్ గా నియమించారు.వారి ఆదేశాల ప్రకారం నేను నడుచుకుంటూ పార్టీని ముందుకు నడిపించడానికి అందర్నీ కలుపుకొని, అన్ని విధాల పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు.పార్టీ శ్రేణులకు, ప్రజలకు ఎటువంటి సమస్యలు ఉన్న “సమస్యల పరిష్కార వేదిక క్యాడర్ విత్ లీడర్” కార్యక్రమంలో మా దృష్టికి తీసుకు వచ్చినట్లయితే త్వరితగతిన పరిష్కరించడానికి మా వంతు కృషి చేస్తానని అన్నారు.. తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం పిలుపు మేరకు మనం నియోజకవర్గంలో ప్రతి శుక్రవారం క్యాడర్ విత్ లీడర్ నిర్వహిస్తున్నాం కాబట్టి ప్రతి ఒక్కరూ తమ తమ సమస్యలను వారి దృష్టికి తీసుకు రావాల్సిందిగా కోరారు, పార్టీ శ్రేణులు, ప్రజలు అభద్రతాభావానికి లోనవ్వాల్సిన అవసరం లేదని ఎటువంటి సంకోచం లేకుండా తమ సమస్యలను నివేదించమని వాటిని త్వరితగతిన పరిష్కరించడానికి తన వంతు కృషి చేస్తానని ఆమె భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ ముదునూరి చినబాబు రాజు, పెద్దాపురం పార్టీ పరిశీలకులు బోళ్ళ వెంకటరమణ, గోదావరి డెల్టా ప్రాజెక్ట్ మాజీ చైర్మన్ సాయిబాబా రాజు, ఆడబాల సాయిబాబా, గ్రామశాఖ అధ్యక్షులు కార్యదర్శులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# కొమరోలులో ప్రభుత్వ డిగ్రీ కాలేజీ స్థాపనకు కృషి

## మార్కాపురం జిల్లా కేంద్రంగా నిర్ణయించిన కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు.

## కొమరోలు సహకార సంఘం చైర్ పర్సన్ ముత్తుముల సంజీవరెడ్డి.

**కొమరోలు, సిటిజన్ టైమ్స్, డిసెంబర్ 05**

కొమరోలులో ప్రభుత్వ డిగ్రీ కాలేజి ఏర్పాటుకు గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి సహకారంతో కృషి చేస్తానని కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొమరోలు సహకార సంఘం చైర్ పర్సన్ ముత్తుముల సంజీవరెడ్డి పేర్కొన్నారు. కొమరోలు లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ (పిటిఎం) ఆత్మీయ సమావేశానికి ఆ కళాశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్ అధ్యక్షత వహించగా ,ఎంపీడీవో ఎస్ సత్యం డిప్యూటీ ఎంపీడీవో చెన్నారావు, కొమరోలు సహకార సంఘం చైర్ పర్సన్ ముత్తుముల సంజీవరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఆ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్ కళాశాల ప్రగతిని వివరిస్తూ ,గత ఏడాది కళాశాలకు మంచి ఫలితాలు వచ్చాయని ఫస్ట్ ఇయర్ ఫలితాలలో లో 94 శాతం, సెకండ్ ఇయర్ ఫలితాలలో 91% సాధించామన్నారు. ఈ ఏడాది నూరు శాతం ఉత్తీర్ణత సాధించేందుకు అధ్యాపకుల సమిష్టి సహకారంతో కృషి చేస్తున్నట్లుగా ఆయన తెలిపారు. గత ఏడాదిని పోలిస్తే ఏడాది కళాశాలలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగిందని తెలిపారు. ప్రభుత్వపరంగా అందుతున్న పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, స్టడీ మెటీరియల్ తదితర వాటిని విద్యార్థులకు అందజేసి వారి విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నట్లుగా ఆయన పేర్కొన్నారు .డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని సమర్ధవంతంగా ప్రభుత్వం నిర్ణయించిన మెనూ ప్రకారం అందిస్తున్నామని, కళాశాలను సహృత్ భావ వాతావరణంలో అదు నాతనమైన లేబరేటరీ లతో నిర్వహిస్తూ విద్యార్థులకు కార్పొరేట్




కళాశాలలు విధేయుడుగా నాణ్యమైన విద్యాబోధన అందిస్తున్నట్లుగా ఆయన తెలిపారు. ఆ కార్యక్రమంలో కొమరోలు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ గా పని చేస్తూ గత నెలలో ఆకస్మికంగా మృతి చెందిన సద్గుణ రావు మృతికి సంతాపంగా సభ రెండు నిమిషాలు మౌనం పాటించింది. అనంతరం ఎంపీడీవో సత్యం మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు ఎన్నో సౌకర్యాలు కల్పిస్తున్నదని ,తమ చిన్నతనంనాటి పరిస్థితులను ఇప్పటి పరిస్థితులను బేరీజు వేసుకుంటే ఎన్నో మార్పులు వచ్చాయన్నారు. నేడు రాష్ట్రంలో విద్యాభివృద్ధికి ప్రభుత్వం చేస్తున్న కృషి విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలు మరువరానివని, నేటి విద్యార్థులు అదృష్టమని, అందువల్ల విద్యార్థులు ప్రభుత్వ సహాయ సహకారాన్ని సద్వినియోగం చేసుకొని గొప్ప విద్యావంతులై ప్రభుత్వ ఆశయాన్ని నెరవేర్చాలని కోరారు. కొమరోలు సహకార సంఘం చైర్ పర్సన్ ముత్తుముల సంజీవరెడ్డి మాట్లాడుతూ మార్కాపురం ను జిల్లా కేంద్రంగా ప్రకటించిన కూటమి ప్రభుత్వానికి అందరం ధన్యవాదాలు తెలపాలని కోరారు. మార్కాపురం డివిజన్లో ఉన్న గిద్దలూరు ను కనిగిరి డివిజన్లో విలీనం చేసేందుకు జరిగిన కృషిని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి అడ్డుకొని గిద్దలూరు నియోజకవర్గాన్ని మార్కాపురం డివిజన్లోనే కొనసాగించేందుకు కృషి చేశారని అంటూ ఎమ్మెల్యే అశోక్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. కొమరోలు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుకు గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక రెడ్డి సహాయ సహకారాలతో కృషి చేస్తానని అందుకు తన వంతుగా ఆర్థిక సహాయం చేసేందుకు కూడా సిద్ధంగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు సక్రమంగా కళాశాలకు వస్తూ, అధ్యాపకులు అందించే నాణ్యమైన విద్యను అవగాహన చేసుకుని గొప్ప విద్యావంతులు కావాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా తరచుగా కళాశాలకు వచ్చి తమ పిల్లల విద్యాభివృద్ధి, వారి నడవడిక తదితరవాటిని తెలుసుకుంటూ ఉండాలని కోరారు. ప్రిన్సిపాల్, అధ్యాపకులు కూడా తరచుగా తల్లిదండ్రులతో సమావేశాలు ఏర్పాటు చేస్తూ విద్యార్థుల అభివృద్ధికి తల్లిదండ్రుల సహకారం కూడా ఎంతో అవసరం అనే విషయాన్ని వారికి వివరిస్తూ ఉండాలన్నారు .ఆ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో చెన్నారావు, కళాశాల అర్థ శాస్త్ర అధ్యాపకులు, కార్యక్రమ వ్యాఖ్యాత అబ్బూరి అల్లూరయ్య తదితరులు ఉపన్యసించారు .విద్యార్థులు పాడిన పద్యాలు, పాటలు, చేసిన అభినవ నృత్యాలు అలరించాయి. ఆ కార్యక్రమంలో ఆ కళాశాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను పరిష్కారం చేయటమే కూటమి ప్రభుత్వం లక్ష్యం

### గిద్దలూరు టీడీపీ కార్యాలయంలో ప్రజాదర్బార్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల




**గిద్దలూరు, సిటిజన్ టైమ్స్, డిసెంబర్ 05**

ప్రజా సమస్యల ప్రజా వేదిక "ప్రజాదర్బార్" అని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పేర్కొన్నారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు గిద్దలూరు పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో శుక్రవారం ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను అర్జీ రూపంలో తెలియచేశారు. నివాస స్థలాలు, పక్కా గృహాలు దివ్యాంగ పెన్షన్లు, సామాజిక పెన్షన్లు, గ్రామాల్లోని సమస్యల పై ప్రజలు ఎమ్మెల్యేకు అర్జీలు అందచేశారు. సంబంధిత అధికారులతో మాట్లాడి వాటిని పరిష్కారం చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రజా సమస్యల పరిష్కార దిశగా అడుగులు వేస్తుందని అందులో భాగంగానే ప్రజలకు మరింత చేరువయ్యే విధంగా వారి సమస్యల పరిష్కారానికి తామున్నామంటూ ప్రజా దర్బార్ కార్యక్రమం ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ప్రజలకు ఎటువంటి సమస్య ఉన్న ప్రతీ శుక్రవారం నిర్వహించే ప్రజాదర్బార్ కార్యక్రమంలో అర్జీ రూపంలో తమకు తెలియజేస్తే వాటి పరిష్కారానికి కృషి స్తామని, ప్రజలకు జవాబుదారీతనంగా ఉంటామన్నారు.

## పొదిలిలో ఘనంగా మెగా పేరెంట్స్ సమావేశాలు



**పొదిలి, సిటిజన్ టైమ్స్, డిసెంబర్ 05**

పొదిలిలో శుక్రవారం నాడు పలు ప్రభుత్వ విద్యాసంస్థల్లో మెగా పేరెంట్స్ సమావేశాలు జరిగాయి. సమావేశాలను ఎంతో అట్టహాసంగా నిర్వహించారు. పట్టణంలోని ఇస్లాంపేటలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో జరిగిన మెగా పేరెంట్స్ సమావేశానికి పొదిలి మార్కెట్ కమిటీ చైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమాంస ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సమావేశానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాల వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ ఇమాంస మాట్లాడుతూ రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో విద్యాభివృద్ధి గణనీయంగా సాగుతుందన్నారు. అలాగే పాఠశాలకు విద్యాపరంగా ఎటువంటి సహాయ సహకారం అందించేందుకు తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని ఆయన భరోసా ఇచ్చారు. అదేవిధంగా పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల లో జరిగిన మెగా పేరెంట్స్ సమావేశానికి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి గునుపూడి భాస్కర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ విద్యార్థులకు పలు సలహాలు సూచనలు అందజేశారు. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించడం ద్వారా భవిష్యత్తులో భావి భారత పౌరులుగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. ఆయా కార్యక్రమాల్లో ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కొమరోలు ఏఎస్ఐ మునాఫ్ ఆధ్వర్యంలో ముమ్మరంగా వాహనాలు తనిఖీ



**కొమరోలు, సిటిజన్ టైమ్స్, డిసెంబర్ 05**

కొమరోలు ఏ ఎస్ ఐ షేక్ మునాఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం వాహనాల తనిఖీ కార్యక్రమం ముమ్మరంగా సాగింది. కొమరోలు లోని సాయిబాబా ఆలయం సమీపంలో గల రోడ్డు మలుపులో పోలీసులు వాహనాల తనిఖీ కార్యక్రమం చేపట్టారు. ఆ సందర్భంగా ఆ రోడ్డుపైరాకపోకలు సాగిస్తున్న పలు వాహనాలను తనిఖీ చేశారు. డ్రైవర్ల డ్రైవింగ్ లైసెన్సులు, వాహనాల ధ్రువపత్రాలను పరిశీలించారు .కాగా ఓవర్ లోడ్ తో ప్రయాణిస్తున్న వాహనాలను గుర్తించి వాటికి జరిమానా విధించారు. ఆటోలు పరిమిత ప్రయాణికులతో మాత్రమే ప్రయాణించాలని, సామర్థ్యానికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నందువల్ల ఆటోవాలాలు పోలీసుల సూచన సలహాలను, హెచ్చరికలను పాటిస్తూ ఆటోలు నడపాలని , వేగం కన్నా ప్రాణముఖ్యమనే వాస్తవాన్ని గుర్తించాలని వారికి సూచనలు సలహాలు ఇచ్చారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్లు ధరించాలని, ట్రిపుల్ రైడింగ్ తో, ఓవర్ స్పీడ్ తో ప్రయాణించే ద్విచక్ర వాహనాలను గుర్తించి సీజ్ చేస్తామని ,కేసులు బనాయిస్తామని ఆయన హెచ్చరించారు. ఆ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ నారాయణ ,హోంగార్డు రాజారావు తదితరులు పాల్గొన్నారు.

## ఇష్టపడి చదివితే విజయం మీదే... పోట్ల గోవింద్



**పుల్లల చెరువు, సిటిజన్ టైమ్స్, డిసెంబర్ 05**

పుల్లల చెరువు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో మెగా పేరెంట్-టీచర్స్ మీటింగ్ 3.0 అట్టహాసంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి పుల్లల చెరువు కూటమి నాయకులు, స్థానిక కూటమి నాయకులు హాజరయ్యారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ ప్రదర్శనలు, కళా ప్రదర్శనలు, ప్రాజెక్ట్ మోడల్స్‌ను నాయకులు తిరిగి పరిశీలించి విద్యార్థుల సృజనాత్మకతపై ప్రశంసలు కురిపించారు.పాఠశాల చైర్మన్ కొలుకులూరి కృష్ణయ్య మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి కూటమి నాయకులు సహకరించాలని అన్నారు. పాఠశాలకు మెయిన్ గేట్, ప్రహరీ గోడ, ఆర్ ఓ ప్లాంట్ ను ఏర్పాటు చేయాలని వారికి తెలిపారు. పాఠశాల సమస్యలను ఇంచార్జీ గూడూరి ఎరిక్షన్ బాబు దృష్టికి తీసుకెళ్ళి పాఠశాల అభివృద్ధికి కూటమి నాయకులు సహకరించాలని వారిని కోరారు.ఈ సందర్భంగా కన్వీనర్ పోట్ల గోవింద్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోనూ విద్యా రంగాన్ని అత్యున్నత స్థాయికి తీసుకెళ్లే దిశగా ఏపీ ప్రభుత్వం మెగా పేరెంట్స్-టీచర్స్ మీటింగ్ 3.0ను ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టింది. పిల్లల చదువు పురోగతిని నేరుగా తల్లిదండ్రులు తెలుసుకునే వేదికగా ఈ కార్యక్రమం నిలుస్తోందని అన్నారు.అలాగే విద్యార్థులు చూపిస్తున్న ప్రతిభ పట్ల ఆనందం వ్యక్తం చేసిన ఆయన ఉపాధ్యాయుల కృషిని ప్రత్యేకంగా అభినందించారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు నిబద్ధతతో పనిచేస్తున్నారని అన్నారు. కొత్త ఆలోచనలు,నవీన ప్రయోగాలు, ప్రాక్టికల్ లెర్నింగ్ పద్ధతులకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.మూల్యాంకన పుస్తకాలు తల్లిదండ్రులకు ప్రత్యక్ష సమాచారం ప్రభుత్వ పాఠశాలల్లో ఇటీవల ప్రవేశపెట్టిన మూల్యాంకన పుస్తకాల ద్వారా పరీక్షలు నిర్వహించడం, ఆ వివరాలను తల్లిదండ్రులకు చూపించడం ద్వారా పిల్లలు ఏ స్థాయిలో ఉన్నారు?ఏ సబ్జెక్ట్‌లో బలహీనంగా ఉన్నారు?వారి గ్రేడులు, మార్కుల వివరాలు ఏమిటి?అన్న విషయాలను తల్లిదండ్రులు స్పష్టంగా తెలుసుకునే అవకాశాన్ని ప్రభుత్వం అందించిందని గోవింద్ చెప్పారు.ఈ సంవత్సరం నుంచి కొత్తగా ప్రవేశపెట్టిన హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డు పిల్లల సంపూర్ణ అభివృద్ధికి అంచనా పత్రమని ఆయన వివరించారు. ఇందులో విద్యాభివృద్ధి,సామాజిక నైపుణ్యాలు నాయకత్వ లక్షణాలు,భావోద్వేగ సమతుల్యత,సైన్స్, మ్యాథ్స్ విషయాల్లో ఆలోచనా శక్తి,క్రీడల్లో ప్రతిభ,కళలు, సంగీతం వంటి రంగాల్లో సామర్థ్యాలు,లాంటి అనేక అంశాలకు నమోదు ఉంటుంది. ఇది పిల్లల సమగ్ర వికాసాన్ని గుర్తించేందుకు తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు ఉపయోగపడుతుందని తెలిపారు.హెల్త్ కార్డుల పంపిణీ విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులను తల్లిదండ్రులు తెలుసుకునేందుకు పాఠశాలలు హెల్త్ కార్డులను కూడా అందజేస్తున్నాయని ఆయన వివరించారు. పిల్లల హీమోగ్లోబిన్ స్థాయి,ఎత్తు, బరువు,దృష్టి,దంత సమస్యలు,పోషకాహార పరిస్థితి వంటి వివరాలు ఉంటాయి. ఆరోగ్య పరిరక్షణకు ఇవి ఎంతో దోహదం చేస్తాయని అన్నారు.పిల్లలతో రోజూ 15%--%20 నిమిషాలు చదువు గురించి మాట్లాడడం, వారి ఆసక్తుల్ని ప్రోత్సహించడం, పాఠశాలకు తరచూ రావడం వంటి చర్యల ద్వారా విద్యార్థుల్లో అభిరుచి పెరుగుతుందని గోవింద్ పేర్కొన్నారు. పిల్లల భవిష్యత్తు తీర్చిదిద్దడంలో తల్లిదండ్రుల పాత్ర అత్యంత కీలకమని గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మరియదాసు, టీడీపీ మాజీ మండల కన్వీనర్ పయ్యావుల ప్రసాద్, సర్పంచ్ బడిపాటి ఓబులు, సీనియర్ నాయకులు రెంటపల్లి సుబ్బారెడ్డి సెనగ నారాయణరెడ్డి కాకర్ల కోటయ్య,గజ్జల్లి భాస్కర్, జనసేన నాయకుడు ఆర్మీ బుజ్జి, కొలుకులూరి కుమార్, రాధాకృష్ణ, లక్ష్మణ్, ఇదేమ్మ,ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నైపుణ్యాలు, లీప్ యాప్ గురించి అవగాహన






**అర్ధవీడు, సిటిజన్ టైమ్స్, డిసెంబర్ 05**

అర్ధవీడు మండలం నాగులవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ 3.0 శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ హ్యాండ్లూమ్స్ రఘునందన్ పాల్గొని పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు పేరెంట్స్ కు కొన్ని ముఖ్యమైన సూచన చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తల్లిదండ్రులకు బాల్య వివాహాల మీద అలాగే విద్యార్థులకు నైపుణ్యాల గురించి లీప్ యాప్ గురించి విశ్లేషించాడు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే మల్లేశ్వరి అధ్యక్ష వహించారు. గత నెలలో జరిగిన ఈ పాఠశాల నుండి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థిని విద్యార్థులకు శాలువాలతో సత్కరించారు ఈ కార్యక్రమంలో సర్పంచి శ్రీమతి సావిత్రి, ఎస్ఎంసి వైస్ చైర్మన్ రమాదేవి, వెంకటేశ్వర్ రెడ్డి పాఠశాల ఉపాధ్యాయ బృందం గ్రామ పెద్దలు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నీటిని పొదుపుగా వాడి సద్వినియోగం చేసుకుందాం

### నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి గూడూరి ఎరీక్షన్ బాబు

**ఆర్ సి ఇంచార్జి యర్రగొండపాలెం సిటిజన్ టైమ్స్, డిసెంబర్ 05**




ప్రతి మానవుని జీవన విధానంలో నీటి ప్రాధాన్యత ఎంతో విలువైనదని, ప్రతి నీటి బొట్టును పొదుపుగా వాడి నీటి సమస్యను అధిగమించాలని నీటిని సద్వినియోగం చేసుకోవాలని నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి గూడూరి ఎరీక్షన్ బాబు అన్నారు. శుక్రవారం స్థానిక అంబేద్కర్ నగర్ లో నిర్వహించిన జల సురక్ష మాసం సేవ్ వాటర్ మంత్ కార్యక్రమంలో అయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో త్రాగు నీటికి ఎంతో ఇబ్బందులు పడ్డారని, నీళ్లు ఎప్పుడు వస్తాయో తెలియక ఎదురుచూసి, ఖాళీ బిందెలతో రోడ్డెక్కికార్యాలయాల చుట్టు తిరిగారని, కూటమి ప్రభుత్వంలో నీటి సమస్య తీరిందని అన్నారు. ప్రతిఒక్కరు నీటిని వృధా చేయకుండా అవసరం మేరకు ఉపయోగించి భవిష్యత్ లో నీటి కొరత రాకుండా చూసుకోవాలని అన్నారు. అనంతరం హెడ్ రెగ్యులేటర్ ట్యాంక్ ను ఎక్కి పరిశీలించారు. ఈ కార్యక్రమంలా ఏ యం సి చైర్మన్ చేకూరి సుబ్బారావు, మండల పార్టీ అధ్యక్షులు చిట్యాల వెంగళరెడ్డి, నాయకులు వేగినాటి శ్రీనివాస్,కొత్తమాసు సుబ్రహ్మణ్యం,కందుల వెంకటరెడ్డి, మేడబలిమి అచ్యుతరావు, ఎంపీడీఓ శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి రామ సుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ కాశీనాయన ఆరాధన మహోత్సవములు



**దొనకొండ, సిటిజన్ టైమ్స్, డిసెంబర్ 05**

మండల కేంద్రంలో నీ విరాట్ నగర్ లో గల శ్రీ ఆనంద ఆశ్రమంలో వేంచేసియున్న భగవాన్ శ్రీ కాశీనాయన త్రింశత్ 30 వ ఆరాధన మహోత్సవము నిర్వహించారు ఉదయం 6 గంటల నుండి కాశీనాయనకు పంచామృత అభిషేకాలు చేసి ప్రత్యేకంగా అలంకరించి శ్రీ దత్త కాశి నాయన అష్టోత్తర శతనామావళి సహస్రనామార్చనలు చేసి ఆశ్రమంలో వేంచేసి యుంన దేవి దేవతలకు ప్రత్యేక అలంకరణ చేశారు తదనంతరం మహా నైవేద్యం సమర్పించి స్వామివారికి మహిళలచే సామూహిక హారతులు ఇచ్చారు ఇళ్ల చెరువు గ్రామ వాస్తవ్యులు సాధం పెద్దరామయ్య కుటుంబ సభ్యులు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు వచ్చిన భక్తులకు భైరవానంద స్వామి తీర్థప్రసాదాలు అందజేయగా ఉభయ దాతలు అన్న ప్రసాద ఇతరన చేశారు.

## ఉపాధ్యాయులతో పాటు తల్లి దండ్రులు ప్రోత్సాహం ఇవ్వాలి

### నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి గూడూరి ఎరీక్షన్ బాబు



**ఆర్ సి ఇంచార్జి యర్రగొండపాలెం, సిటిజన్ టైమ్స్, డిసెంబర్ 05**

విద్యా బుద్దులు నేర్చుకునే విద్యార్థిని విద్యార్థులకు ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు కూడా వెన్ను తట్టి ప్రోత్సాహం అందించాలని, తల్లి దండ్రులే మొదటి గురువులని నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి గూడూరి ఎరీక్షన్ బాబు అన్నారు.శుక్రవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన తల్లి దండ్రుల ఆత్మీయ సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు కూటమి ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, విద్యార్థులకు పాఠశాలల్లో అన్నివసతులు కల్పించి అన్ని రుచులు కలిగిన ఆరోగ్య కరమైన భోజనం అందిస్తుందని అన్నారు. విద్యార్థులచదువులకు ఆటంకం కలగకుండా వారి తల్లులకు తల్లికి వందనం పేరిట డబ్బులు అందజేస్తుందని, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యా వ్యవస్థపై ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు.తరగతిగదిలోఉపాధ్యాయులు చెప్పే పాఠాలను ఇంటివద్ద చదువుకునే విధంగా తల్లి దండ్రులు చూడాలని, చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని కోరారు. పాఠశాల అవసరాల కోసం కోటి ముప్పై లక్షల రూపాయలతో డైనింగ్ హాల్ మంజూరుకు కలెక్టర్ ను కోరినట్లు తెలిపారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు, విభిన్న ప్రతిభావంతులకు వీల్ చైర్లను పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలా ఏ యం సి చైర్మన్ చేకూరి సుబ్బారావు, మండల పార్టీ అధ్యక్షులు చిట్యాల వెంగళరెడ్డి, కమ్మ కార్పొరేషన్ చైర్మన్ నాదెండ్ల బ్రహ్మం చౌదరి, యస్ యం సి చైర్మన్ పఠాన్ రసూల్ ఖాన్, ఎంపీడీఓ శ్రీనివాసులు, యం ఈ ఓ, పి, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# దురంధర్.. గాలి తీసేస్తున్న బాక్సాఫీస్



ఫాతిమా సనా షేక్ తన కొత్త ఫోటోషూట్‌లో సొగసును ప్రసరిస్తుంది



గత కొన్నేళ్లుగా సౌత్ సినిమాల ధాటికి బాలీవుడ్ అస్సలు తట్టుకోలేకపోతోంది. 'బాహుబలి' ప్రభంజనం తర్వాత మరెన్నో సౌత్ సినిమాలు నార్త్ బాక్సాఫీస్‌ను షేక్ చేశాయి. కేజీఎఫ్, కేజీఎఫ్-2, ఆర్ఆర్ఆర్, 'పుష్ప', 'పుష్ప-2', కాంతార, కాంతార-2, మహావతార నరసింహ.. ఇలా ఎన్నో సినిమాలకు ఉత్తరాది ప్రేక్షకులు బ్రహ్మరథం పట్టారు. అదే సమయంలో బాలీవుడ్ టాప్ స్టార్లు నటించిన అనేక చిత్రాలు దారుణమైన ఫలితాలందుకున్నాయి. అక్కడి స్టార్లకు ఓపెనింగ్ రావడం కూడా కష్టమవుతోంది.బాలీవుడ్లో భారీ వసూళ్లు సాధించిన చిత్రాల్లో 'యానిమల్', 'జవాన్' సౌత్ డైరెక్టర్లు తీసిన సినిమాలు కావడం గమనార్హం. ఇలాంటి టైంలో 'దురంధర్' అనే సినిమా మీద బాలీవుడ్ చాలా ఆశలు పెట్టుకుంది. 'యురి' దర్శకుడు ఆదిత్య ధర్ స్వీయ నిర్మాణంలో తెరకెక్కించిన చిత్రమిది. రణ్వీర్ సింగ్ హీరోగా నటించాడు. సంజయ్ దత్, అర్జున్ రాంపాల్, అక్షయ్ ఖన్నా.. ఇలా పేరున్న తారాగణమే ఉంది ఇందులో.

'దురంధర్'ను రణ్వీర్ సింగ్‌కు 'యానిమల్' లాంటి సినిమా అంటూ బాలీవుడ్ తెగ హైప్ ఇచ్చుకుంది. దీని ట్రైలర్ 'యానిమల్' సినిమా ప్రోమోలను గుర్తు చేసింది. 'యానిమల్'ను అనుకరిస్తూ ఈ చిత్రానికి మూడున్నర గంటలకు పైగా రన్ టైం కూడా ఫిక్స్ చేశారు. ఈ సినిమాతో బాక్సాఫీస్ షేక్ అయిపోతుందని.. ఈ ఏడాది హైయెస్ట్ గ్రాసర్‌గా ఈ మూవీ నిలవబోతోందని ట్రేడ్ పండిట్లతో సోషల్ మీడియా పోస్టులు వేయించుకున్నారు. తీరా రిలీజ్ టైం దగ్గరికొచ్చేసరికి 'దురంధర్' తుస్సుమనిపిస్తోంది.

దీనికి రెండు రోజుల ముందే అడ్వాన్స్ బుకింగ్స్ ఓపెన్ చేయగా.. స్పందన అంతంతమాత్రంగా ఉంది. ఫాస్ట్ ఫిల్లింగ్ షోలు చాల్లా తక్కువగా కనిపిస్తున్నాయి. సినిమా కోసం జనం ఎగబడే పరిస్థితి కనిపించడం లేదు. 'యానిమల్' రిలీజైనపుడు టికెట్ల కోసం డిమాండ్ మామూలుగా లేదు. అదనపు షోలు యాడ్ చేస్తూ వెళ్లారు. మిడ్ నైట్ షోలు కూడా వేశారు. ఆ చిత్రానికి భారీ ఓపెనింగ్స్ కూడా వచ్చాయి. కానీ 'దురంధర్' మీద ఇంతకుముందున్న 40-50 కోట్ల ఓపెనింగ్ అంచనాలను ఎంతమాత్రం అందుకునే పరిస్థితి కనిపించడం లేదు. తొలి రోజు రూ.20 కోట్లు వస్తే గొప్ప అన్నట్లుంది పరిస్థితి. సినిమాకు టాక్ పాజిటివ్‌గా రాకపోతే.. రూ.350 కోట్ల బడ్జెట్ పెట్టిన ఆదిత్య ధర్ అండ్ కో నిలువునా మునిగిపోవడం ఖాయం.



జాన్వీ కపూర్ ఎప్పుడూ స్పాట్‌లైట్‌లో ఉండే అందాల భామ

## యాషెస్ టెస్ట్ కాదు వన్డే: రెండో టెస్టులో రెచ్చిపోయి ఆడుతున్న ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా



ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా జట్ల మధ్య జరుగుతున్న రెండో టెస్టులో ఫ్యాన్స్ కు ఫుల్ కిక్ లభిస్తోంది. ఎవరూ తగ్గేదే లేదన్నట్టుగా చెలరేగి ఆడుతున్నారు. ఆడుతుంది టెస్ట్ కాదు వన్డే అన్నట్టు ఒకరిని మించి మరొకరు దూకుడుగా ఆడుతున్నారు. మొదట బ్యాటింగ్ చేసిన ఇంగ్లాండ్ 5 రన్ రేట్ తో బ్యాటింగ్ చేసి ఆశ్చర్యానికి గురి చేస్తే సొంత గడ్డపై మేము కూడా తగ్గేదే లేదన్నట్టు ఆస్ట్రేలియా అంతకు మించి అగ్రెస్సివ్ గా బ్యాటింగ్ చేస్తూ ఫ్యాన్స్ కు ఫీస్ట్ అందించింది. తొలి రోజు ఇంగ్లాండ్ వేగంగా ఆడితే.. రెండో రోజు ఆసీస్ ఆధిపత్యాన్ని చూపించింది. బ్రిస్బేన్ వేదికగా జరుగుతున్న రెండో టెస్టులో రెండో రోజు ఆట ముగిసే సమయానికి 6 వికెట్ల నష్టానికి 378 పరుగులు చేసింది. క్రీజ్ లో అలెక్స్ క్యారీ (45), మైకేల్ నజీర్ (15) ఉన్నారు. ప్రస్తుతం ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్ లో ఆధిక్యంలో ఉన్నారు. చేతిలో నాలుగు వికెట్లు ఉండడంతో ఆసీస్ చేతిలోనే మ్యాచ్ ఉంది. ఇంగ్లాండ్ ను ఆలౌట్ చేసి రెండో రోజు తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన ఆసీస్ ఇన్నింగ్స్ ధాటిగా ఆరంభించింది. జేక్ వెదరాల్డ్, ట్రావిస్ హెడ్ తొలి వికెట్ కు 13 ఓవరాల్లోనే 77 పరుగులు జోడించారు. కాసేపాటికీ వీరిద్దరూ ఔటైనా లబుషేన్, స్మిత్ కలిసి ఇన్నింగ్స్ వేగం తగ్గకుండా చూశారు. ఓ వైపు వికెట్ కాపాడుకుంటూనే మరోవైపు దూకుడుగా ఆడారు.

వీరిద్దరి తర్వాత వచ్చిన గ్రీన్, క్యారీ కూడా 80 పైగా స్ట్రైక్ రేట్ తో బ్యాటింగ్ చేయడం విశేషం. దీంతో రెండో రోజు ఆస్ట్రేలియా 73 ఓవరాల్లోనే 378 పరుగులు చేసింది. అంతకముందు తొలి రోజు ఇంగ్లాండ్ కూడా ఫాస్ట్ గా ఆడింది. ఓ వైపు వికెట్లు పడుతున్నా వచ్చినవారు వచ్చినట్టు బ్యాట్ ఝులిపించారు. జట్టులోని ప్రతి ఒక్కరూ 60 పైగా స్ట్రైక్ రేట్ తో పరుగులు రాబట్టారు. రూట్ (138) సెంచరీతో పాటు క్రాలీ (76) హాఫ్ సెంచరీ చేయడంతో ఇంగ్లాండ్ తమ తొలి ఇన్నింగ్స్ లో 334 పరుగులకు ఆలౌట్ అయ్యారు. 74 ఓవర్లలోనే ఇంగ్లాండ్ ఈ స్కోర్ కొట్టడం విశేషం. మిచెల్ స్టార్క్ కు 6 వికెట్లు దక్కాయి. ఇరు జట్ల జోరు చూస్తుంటే మ్యాచ్ ఐదో రోజుకు వెళ్లడం అనుమానంగానే కనిపిస్తోంది.

## ఎప్పుడు తగ్గాలో ఎప్పుడు వేగంగా ఆడాలో కేఎల్ రాహుల్‌కు తెలుసు: డేల్ స్టెయిన్

- అతను మూడో స్థానంలో బ్యాటింగ్‌కు దిగితే కచ్చితంగా శతకాలు సాధిస్తాడని ధీమా
- కేఎల్ రాహుల్‌కు ఎప్పుడు ఎలా ఆడాలో బాగా తెలుసని ప్రశంస
- ప్రస్తుతం ఆడుతున్న స్థానాల్లో ఎలాంటి పాత్ర పోషించాలో కూడా తెలుసని వ్యాఖ్య



టీమిండియా ఆటగాడు కేఎల్ రాహుల్‌కు ఎప్పుడు నెమ్మదిగా ఆడాలో, ఎప్పుడు వేగంగా ఆడాలో బాగా తెలుసని దక్షిణాఫ్రికా మాజీ ఫాస్ట్ బౌలర్ డేల్ స్టెయిన్ అన్నాడు. బ్యాటింగ్‌లో నిలకడ ప్రదర్శిస్తున్న అతడిపై ప్రశంసలు కురిపించాడు. కేఎల్ రాహుల్‌కు ఎలా ఆడాలో బాగా తెలుసని, ఒకవేళ అతను మూడో స్థానంలో బ్యాటింగ్‌కు దిగితే కచ్చితంగా సెంచరీలు సాధించగలడని అభిప్రాయపడ్డాడు. అదే సమయంలో ప్రస్తుతం అతడు ఆడుతున్న స్థానాల్లో జట్టు కోసం తాను ఎలాంటి పాత్ర పోషించాలో కూడా తెలుసని పేర్కొన్నాడు. రెండు వన్డేలలో అతడు అర్ధ శతకాలు సాధించాడని స్టెయిన్ గుర్తుచేశాడు. ఎప్పుడు ఎలా ఆడాలనే విషయంపై అతడికి ఒక అవగాహన ఉందని తెలిపాడు. భారత్, దక్షిణాఫ్రికా మధ్య జరుగుతున్న మూడు వన్డేల సిరీస్‌లో ఇరు జట్లు చెరో మ్యాచ్‌లో విజయం సాధించాయి. తొలి వన్డేలో భారత్ విజయం సాధించగా, రెండో వన్డేలో దక్షిణాఫ్రికా గెలుపొందింది. దీంతో సిరీస్ 1-1తో సమంగా నిలిచింది. ఈ రెండు మ్యాచ్‌లలోనూ కేఎల్ రాహుల్ అర్ధ సెంచరీలతో రాణించాడు. మొదటి వన్డేలో 56 బంతుల్లో 60 పరుగులు, రెండో వన్డేలో 43 బంతుల్లో 66 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు.

## 2027 వన్డే వరల్డ్ కప్ టాప్-4 ఎవరో చెప్పిన అశ్విన్.. ఏకంగా కెప్టెన్‌నే పక్కన పెట్టాడు



2027 వన్డే వరల్డ్ కప్ సౌతాఫ్రికా, జింబాబ్వే, నమీబియా సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్నాయి. 24 ఏళ్ళ తర్వాత సౌతాఫ్రికా తొలిసారి వన్డే వరల్డ్ కప్ కు ఆతిథ్యమివ్వనుంది. సౌతాఫ్రికాలోని మొత్తం ఎనిమిది నగరాల్లో 44 మ్యాచ్‌లు.. మరో 10 మ్యాచ్‌లకు జింబాబ్వే, నమీబియా ఆతిథ్యమిస్తాయిని సౌతాఫ్రికా క్రికెట్ బోర్డు కనార్మ్ చేసింది. ఈ మెగా టోర్నీ కోసం టీమిండియా ఇప్పటి నుంచే ప్రణాళికలు ప్రారంభించింది. ఒకటి రెండు స్థానాలు తప్పితే దాదాపు ప్లేయింగ్ 11 ఖరారైంది. మరో రెండు ఏళ్ళ తర్వాత జరగబోయే ఈ వన్డే వరల్డ్ కప్ లో టీమిండియా టాప్-4 ఆటగాళ్లు ఎవరో అశ్విన్ తన ప్రిడిక్షన్ తెలిపాడు. అశ్విన్ మాట్లాడుతూ ఇలా అన్నాడు.. " 2027 వరల్డ్ కప్ కు ఇండియా సౌతాఫ్రికా వెళ్తుంది. అప్పుడు శ్రేయాస్ అయ్యర్ జట్టులోకి తిరిగి వస్తాడు. అతడు చాలా క్వాలిటీ ప్లేయర్. నాలుగో స్థానంలో ఆడడానికి అర్హుడు. టాపార్డర్ లో రోహిత్, కోహ్లీతో పాటు రుతురాజ్ గైక్వాడ్ ఖచ్చితంగా ఉండాలి. ఓపెనర్లు ఎవరో నాకు తెలియదు. నా అభిప్రాయం ప్రకారం కోహ్లీ, రోహిత్ ఇన్నింగ్స్ ఆరంభించాలి. కోహ్లీ ఎందుకు ఇన్నింగ్స్ ఓపెన్ చేయకూడదు. టీ20 క్రికెట్ లో విరాట్ ఓపెనర్ గా మనం చూశాం. గైక్వాడ్ మూడో స్థానంలో.. శ్రేయాస్ అయ్యర్ నాలుగో స్థానంలో బ్యాటింగ్ చేయాలి". అని అశ్విన్ చెప్పుకొచ్చాడు. ఈ సందర్భంగా గైక్వాడ్ బ్యాటింగ్ పై అశ్విన్ ప్రశంసలు కురిపించాడు. "గైక్వాడ్ దగ్గర చాలా షాట్స్ ఉన్నాయి. అతను పేస్ బౌలింగ్ బాగా ఆడతాడు. స్పిన్నర్లపై ఆధిపత్యం చూపిస్తాడు. చాలా తెలివిగా ఆడతాడు. వన్డేల్లో 4వ స్థానంలో బ్యాటింగ్ చేయడానికి అతను నిరూపించుకోవాల్సిన అవసరం లేదు. శ్రేయాస్ తిరిగి వచ్చినప్పుడు కూడా రుతురాజ్‌కు ప్లేయింగ్ 11 లో ఉండాలి. టీమిండియా తరపున భవిష్యత్ లో ఎక్కువ కాలం ఆడగలిగే ప్లేయర్లలో అతనొకడు". అని ఈ దిగ్గజ స్పిన్నర్ చెప్పుకొచ్చాడు. 2027 వరల్డ్ కప్ లో అశ్విన్ టాప్-4లో ప్రస్తుత టీమిండియా వన్డే కెప్టెన్ శుభమాన్ గిల్ కు ఛాన్స్ ఇవ్వకపోవడం ఆశ్చర్యానికి గురి చేస్తోంది. 2027 వరల్డ్ కప్ లో ఈ సారి మొత్తం 14 జట్లకు ఐసీసీ అవకాశం కల్పించింది. ఈ మెగా టోర్నీ 2003 తరహాలో జరుగుతుందని స్పష్టం చేసింది. మొత్తం 14 జట్లు రెండు గ్రూప్ లుగా విభజించబడతాయి. గ్రూప్-ఏ లో ఏడు జట్లతో పాటు గ్రూప్-బి మరో ఏడు జట్లు లీగ్ మ్యాచ్ లు ఆడతాయి. రెండు గ్రూప్స్ లో టాప్-3 లో నిలిచిన సూపర్-6 కు అర్హత సాధిస్తాయి. సూపర్ సిక్స్ లో ఒక్కో టీం మిగిలిన జట్లతో ఒక్కో మ్యాచ్ చొప్పున మొత్తం 5 మ్యాచ్ లు ఆడాల్సి ఉంది. టాప్- 4లో నిలిచిన జట్లు సెమీ ఫైనల్ కు అర్హత సాధిస్తాయి. ఇక సెమీ ఫైనల్ లో గెలిచిన జట్లు రెండు జట్లు టైటిల్ కోసం ఫైనల్లో తలపడతాయి.

Printed, published,and owned by kancherla Sandeep kumar. Published at Door. No. 19-57, Deendayalpuram, mudasarlova, Visakhapatanam, Andrapradesh 530040.
Printed at Sri Sai Ganga printer's and publications flat no. 504,Bharat towers, 5th lane, Dwarakanagar, Visakhapatanam,Andrapradesh 530016.
Editor. Kancherla Sandeep Kumar. RNI No. APTEL /2009/28868.PHONE No. 9966447776